ప్రజాశక్తి

శనివారం 10 ఫిబ్రవరి 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా







విజయవాడలో ఆందోళన నిర్వహిస్తున్న ఆశా వర్కర్లు, చిత్రంలో ఎ.కమల, వెంకటేశ్వరరావు తదితరులు

(వార్తలు లోపలి పేజీల్లో)

నిర్బంధంపై ఆశాల ఆగ్రహం

భువనేశ్వరి అసహనం

- దేవినేని ఉమాకు మైలవరం టికెట్ ఇప్పించాలని చుట్టుముట్టిన టిడిపి శ్రేణులు
- కాళ్లపై పడి ముందుకు కదలనీయకుండా నినాదాలు



భువనేశ్వరిని చుట్టుముట్టిన టిడిపి కార్యకర్తలు

ప్రజాశక్తి - కంచికచర్ల : టిడిపి మైలవరం టికెట్‌ను మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావుకు ఇచ్చేలా పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడును ఒప్పించాలని ఆ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు చంద్రబాబు సతీమణి భువనేశ్వరికి విజ్ఞప్తి చేశారు. ఉమా హయాంలోనే మైలవరంలో అభివద్ధి జరిగిందని, ఈ నేపథ్యంలో ఈసారి కూడా పార్టీ టికెట్ ఆయనకే కేటాయించాలని కోరుతూ కార్యకర్తలు ఆమెపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేశారు. దేవినేని ఉమా సోదరుడు చంద్రశేఖర్ అనారోగ్యంతో గురువారం మృతిచెందారు. శుక్రవారం ఉదయం చంద్రశేఖర్ కుటుంబాన్ని పరామర్శించేందుకు భువనేశ్వరి కంచికచర్లలోని దేవినేని ఇంటికి వచ్చారు. చంద్రశేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి బయటకు వచ్చిన భువనేశ్వరిని మైలవరం నియోజకవర్గానికి చెందిన పలువురు టిడిపి కార్యకర్తలు చుట్టుముట్టారు. ఈసందర్భంగా ఉమా అనుచరులు..."జై చంద్రబాబు, జై టిడిపి, దేవినేని ఉమా నాయకత్వం వర్ధిల్లాలి" అంటూ నినాదాలు చేశారు. అంతటితో ఆగకుండా ఉమాకే టికెట్ ఇవ్వాలని, అందుకు చంద్రబాబును మీరే ఒప్పించాలని భువనేశ్వరి కాళ్లపై పడి ఆమెను ముందుకు కదలనివ్వలేదు. "దేవినేని ఉమాకు మైలవరం సీటు ఇవ్వాలని, దేవినేని జిందాబాద్" అంటూ నినాదాలు చేశారు. వారిని పోలీసులు పక్కకు నెట్టినా పట్టించుకోకుండా భువనేశ్వరి వద్దకు వెళ్లారు. దీంతో ఆమె కొంత అసహనం వ్యక్తం చేశారు. ఇటీవల వైసిపికి చెందిన మైలవరం ఎంఎల్ఎ వసంత కష్ణ ప్రసాద్ ఆ పార్టీకి దూరమయ్యారు. వైసిపి మైలవరం నియోజకవర్గ (మిగతా 6లో)

గుణదల మేరీమాత ఉత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : గుణదల మేరిమాత ఉత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు నుండే పెద్ద సంఖ్యలో యాత్రికులు తరలిరావడంతో గుణదల పరిసర ప్రాంతాలన్నీ కిక్కిరిసిపోయాయి. గుణదల బిషప్ గ్రాసి హైస్కూల్ గ్రౌండ్లో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కళావేదికపై విజయవాడ బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు, మోన్సిగ్నోర్ రెవరెంట్ ఫాదర్ మువ్వల ప్రసాద్, వికార్ జనరల్ రెవరెంట్ ఫాదర్ మేశపాం గాబ్రియేలు, పుణ్యక్షేత్రం రెక్టర్ యేలేటి విలియం జయరాజు గురువులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి లూర్ధుమాత నూరు వసంతాల వేడుకలను అధికారికంగా ప్రారంభించారు. ఈసందర్భంగా బిషప్ రాజారావు మాట్లాడుతూ ప్రాంతాలు, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ గుణదల మాతను ఆరాధిస్తారన్నారు. గుణదల మేరిమాత పుణ్యక్షేత్రానికి ఎంతో ప్రముఖస్థానం ఉందని తెలిపారు. అనంతరం గోల్డెన్ జూబిలేరియన్ గురువు ఫాదర్ తోపిల్ మాత్యూ, సిల్వర్ జూబిలేరియన్ గురువులు ఫాదర్ బొడ్డు ఆనందబాబు, ఫాదర్ దాసి సురేష్, ఫాదర్ మందపాటి లూయిస్ రాజులు దివ్యబలిపూజ సమర్పించారు. పూజానంతరం గురువులు...కతోలిక క్రైస్తవులకు దివ్యసత్ప్రసాదం అందచేశారు. అంతకుముందు బిషప్ రాజారావు డయోసిస్ గురువులతో కలిసి బిషప్ గ్రాని గ్రౌండ్లో లూర్థుమాత స్వరూపాన్ని ఊరేగించారు. పవిత్ర బైబిలను ప్రదర్శిస్తూ గురువులు పూజావేదిక వద్దకు చేరుకున్నారు. జూబిలేరియన్ గురువులను బిషప్ రాజారావు, వికార్ జనరల్ యం.గాబ్రియేలు, మోన్సిగ్నోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, పుణ్యక్షేత్రం రెక్టర్ యేలేటి జయరాజు స్వామి ఘనంగా సత్కరించారు.



సాగు ఖర్చులకు అనుగుణంగా పంట రుణాలు : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : జిల్లాలో సాగు ఖర్చులకు అనుగుణంగా పంట రుణాల మంజూరుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. కష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్-ఎన్‌టీఆర్ జిల్లాస్థాయి సాంకేతిక కమిటీ (డిఎల్‌టిసి) సమావేశం శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ డిల్లీరావు అధ్యక్షతన జరిగింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వివిధ పంటలకు ఎకరా విస్తీర్ణానికి రుణ పరిమితి (స్కేల్ ఆఫ్ ఫైనాన్స్)పై ప్రతిపాదనల రూపకల్పనకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు. 2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరాల్లో ఖరీఫ్, రబీ సీజన్లలో వివిధ పంటల సాగు వ్యయం, పంట దిగుబడి విలువ, రుణ పరిమితి(మిగతా 6లో)



సభలో మాట్లాడుతున్న పి.మురళీకృష్ణ

డాక్టర్ జ్యోతి సేవలు ఎనలేనివి

విజ్ఞాన కేంద్రాల రాష్ట్ర బాధ్యులు పిన్నమనేని మురళీకృష్ణ

ప్రజాశక్తి - ఉయ్యూరు : వైద్యురాలిగా, మానవతావాదిగా డాక్టర్ సిరిపురపు జ్యోతి పేదలకు అందించిన సేవలు ఎనలేనివని రాష్ట్ర విజ్ఞాన కేంద్రాల బాధ్యుడు పిన్నమనేని మురళీకృష్ణ కొనియాడారు. కృష్ణాజిల్లా ఉయ్యూరులోని నాగళ్ల రాజేశ్వరమ్మ జానకిరామయ్య విజ్ఞానకేంద్రంలో శుక్రవారం డాక్టర్ సిరిపురపు జ్యోతి సంస్మరణ సభ జరిగింది. తొలుత డాక్టర్ జ్యోతి చిత్రపటానికి డాక్టర్ అరుణ కుమారి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సభలో మురళీకృష్ణ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ఎంత సంపాదించినా సంతప్తి చెందక మరింత సంపాదించాలన్న తాపత్రయంతో ముందుకుసాగుతున్న ప్రస్తుత సమాజంలో డాక్టర్ జ్యోతి తన ఆస్తిని విజ్ఞాన కేంద్రం (మిగతా 6లో)

గుర్రుగానే మల్లాది

సెంట్రల్‌లో సమన్వయంవెలంపల్లికి కష్టమే !

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఎంఎల్ఎ మల్లాది విష్ణు ఇంకా గుర్రుగానే ఉన్నట్లు ఆ పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. వైసిపి సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్తగా ఎంఎల్ఎ విష్ణును కాదని పశ్చిమ ఎంఎల్ఎ వెలంపల్లి శ్రీనివాసరావును నియమించడంతో ఆయన గుర్రుగా ఉన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని విష్ణుతోపాటు ఆయన అనుచరులు ఇంకా జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ నియామకం జరిగి నెల రోజులు గడుస్తున్నా ఆషాక్ నుంచి ఇంకా తేరుకో లేదు. దీంతో సెంట్రల్ నియోజకవర్గంలోని వైసిపి శ్రేణులు నిరుత్సాహంలోనే ఉన్నాయి. ఇది వెలంపల్లికి ఇబ్బందికరంగా మారొచ్చని ఆ పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. జనవరి 2న వైసిపి అధిష్టానం విడుదల చేసిన రెండో జాబితాలో సిట్టింగ్ ఎంఎల్ఎ మల్లాదికి కాదని విజయవాడ పశ్చిమ ఎంఎల్ఎ వెలంపల్లి పేరును ప్రకటించారు. దీనిపై మల్లాదితోపాటు ఆయన అనుచరులు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారు. మల్లాదికే సమన్వయకర్త బాధ్యతలు ఇవ్వాలని అధికార పక్ష కార్పొరేటర్లతోపాటు వైసిపి స్థానిక నేతలు, కార్యకర్తలు ఆందోళనలు కూడా చేపట్టారు. ఈ నిరసనలు సిఎంను తాకడంతో విష్ణును పిలిపించి మార్పులను స్వాగతించాలని, ప్రభుత్వం వచ్చాక సముచిత స్థానం కల్పిస్తామని చెప్పారు. అయినా విష్ణు ముభావంగానే వెనుదిరినట్లు తెలిసింది. మరోవైపు తన స్థానం మార్పును తొలుత వెలంపల్లి కూడా వ్యతిరేకించారు. సన్నిహితుల వద్ద అసంతృప్తి వ్యక్తం చేశారు. సెంట్రల్‌కు వెళ్లి పని చేయడం కంటే స్థానిక నియోజకవర్గమైన పశ్చిమ స్థానమైతేనే గెలుపు సులువవుతుందని వాపోయినట్లు సమాచారం.



కొద్దిరోజుల తర్వాత సెంట్రల్‌లోకి అడుగుపెట్టిన వెలంపల్లి సెంట్రల్‌లో పర్యటనలు జరుపుతున్నారు. ప్రచారం కూడా సాగిస్తున్నారు. దీనిలో భాగంగా స్థానిక కార్పొరేటర్లతో సమావేశం ఏర్పాటు చేసి సహకరించాలని కోరారు. అందుకు కార్పొరేటర్లు అంగీకారం తెలిపినా మల్లాదికి సీటు దక్క లేదనే భావనతో ముభావంగానే ఉన్నట్లు సమాచారం. వెలంపల్లి, విష్ణు అనుచరులు, కార్యకర్తల మధ్య ఇంకా సయోధ్య వాతావరణం ఏర్పడలేదని ఆ పార్టీ శ్రేణుల్లో చర్చ సాగుతోంది. ఈనేపథ్యంలో వెలంపల్లి ప్రచారంలో స్థానిక నేతలు, కార్యకర్తల కంటే పశ్చిమ నియోజకవర్గ నేతలు, కార్యకర్తలే ఎక్కువ మంది పాల్గొంటున్నట్లు చర్చించుకుంటున్నారు. 2008లో (మిగతా 6లో)

విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారి పరిశీలన

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణ శివారు అంబారుపేట వై జంక్షన్ వద్ద జాతీయ రహదారిపై ఎటువంటి ప్రమాదాలు జరగకుండా బ్యారిగేట్స్ పెట్టాలని నందిగామ ఏసిపి రవి కిరణ్ పేర్కొన్నారు. శుక్రవారం నందిగామ పట్టణ శివారు అంబారుపేట వై జంక్షన్ వద్ద జాతీయ రహదారిని ఏసిపి రవి కిరణ్ పరిశీలించారు. ఏసిపి రవి కిరణ్ మాట్లాడుతూ జాతీయ రహదారిపై లైట్స్ పెట్టాలని, సిసి కెమెరాలు పెట్టాలని, ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని సూచించారు. రహదారిపై ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో సిఐ హనీష్‌కు పలు సూచనలు చేశారు.

నులిపురుగుల మందు పంపిణీ

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నివారించి, మన పిల్లలను కాపాడుకోవాలని జడ్‌పిటిసి నాగమణి పేర్కొన్నారు. మండలంలోని అనిగండలపాడు గ్రామంలో శుక్రవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి సెంటర్‌లో గల పిల్లలకు సర్పంచ్ జ్యోతి బ్రహ్మంతో కలిసి నులిపురుగుల మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

పెండ్యాలలో గడపగడపకూ మన ప్రభుత్వం

ప్రజాశక్తి - కంచికచర్ల : పెండ్యాలలో శుక్రవారం గడపగడపకు – మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ – ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి ప్రజాసంక్షేమ పాలన సాగిస్తున్నారని అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విద్యా, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకోవడంతో పాటు వాటిని సత్వరమే పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గడపగడపకు –మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రూపొందించారన్నారు.

ఎస్‌వి సారధిరావు వర్ధంతి



నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - మైలవరం : కామ్రేడ్ ఎస్‌వి.సారధి రావు 11వ వర్ధంతిని సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం మైలవరంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక నూజివీడు రోడ్‌లోని గాంధీ గ్రంథాలయం వద్ద ఉన్న ఎస్వి సారధిరావు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టివి ఆంజనేయులు మాట్లాడుతూ నేటి తరం వారందరూ ఎస్‌వి సారధిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వి సారధి రావు కుమారుడు మోహనరావు, సిపిఎం సీనియర్ నాయకులు మద్దిరెడ్డి మాధవరెడ్డి, షేక్ అల్లాబక్ష, సిపిఎం మండల కార్యదర్శి రావూరి రమేష్ బాబు, సిపిఎం నాయకులు సిహెచ్‌సుధాకర్, కె.బాలకృష్ణ పాల్గొన్నారు.

పలు అంశాలపై చర్చ

ప్రజాశక్తి - వీరులపాడు : మండలంలో జుజ్జూరు గ్రామంలో మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు కోటేరు శ్రీలక్ష్మి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొని మండల అభివృద్ధిపై చర్చించారు. పొన్నవరం నరసరావుపేట ఎంపిటిసి శీలం రమణారెడ్డి మాట్లాడుతూ జలకళ ద్వారా రైతులకు మోటార్లు వేయలేదని, బోర్లు వేసి వదిలేశారని గుర్తు చేశారు. వాటికి విద్యుత్ ఏర్పాటు చేసి రైతులకు అందుబాటులోకి వచ్చేలా చేయాలని డిమాండ్ చేశారు. పొదుపుమేళాల ద్వారా అంగన్వాడీ కేంద్రాలు నిర్వహించే వారికి జీతాలిస్తామని ఇంత వరకూ పట్టించుకోలేదని విమర్శించారు. పలు గ్రామాల్లోని ఎంపిటిసిలు గ్రామాల్లో రానున్న వేసవి కాలంలో తాగునీటి కొరత ఏర్పడే అవకాశాలు ఉన్నాయని ఇప్పటినుండి తాగునీటి ఎద్దడి లేకుండా నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు కోటేరు శ్రీలక్ష్మి మాట్లాడుతూ అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి మండల అభివద్ధి కోసం పలు అభివద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని నీటి ఎద్దడి రాకుండా అన్ని గ్రామాల్లో తాగునీటి వసతి మౌలిక సౌకర్యాలు కల్పించాలని అధికారులు కోరారు.

కేటాయింపులేనా... డబ్బుల్లేవా...? : టిడిపి కౌన్సిలర్ల ప్రశ్న



కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్లు

ప్రజాశక్తి - తిరువూరు : 'పేపరు మీద కేటాయింపులు చూపించడం బాగానే ఉంది' కానీ, అభివృద్ధికి డబ్బులు లేవని చెబుతున్నప్పుడు ఈ బడ్జెట్ ఎందుకని టిడిపి కౌన్సిలర్లు పాలక పక్షాన్ని నిలదీశారు. తిరువూరు నగర పంచాయతీ బడ్జెట్ సమావేశం కౌన్సిల్ హాల్లో శుక్రవారం చైర్పర్సన్ గతం కస్తూరిబాయి అధ్యక్షతన జరిగింది. 2023 - 2024 సంవత్సరం సవరించిన బడ్జెట్ అంచనాలు 2024-2025 సంవత్సరం బడ్జెట్ అంచనాల ఏజెండాపై జరిగిన చర్చలో ప్రతిపక్ష టీడీపీ కౌన్సిలర్లు హుస్సేన్ నాళ్లా సురేంద్ర నిలదీశారు. 2023-24 సంవత్సరం సవరించిన బడ్జెట్ ముగింపు నిలవను రూ.6,13,94,251లను ప్రారంభ నిలవగా తీసుకొని 2024-25 బడ్జెట్ అంచనాలలో వచ్చే ఆదాయం రూ.9.29 కోట్లుగా చూపించారు. నిల్వ ఉన్న ఆదాయాన్ని, అచ్చే ఆదాయాన్ని కోట్ల రూపాయల్లో చూపిస్తున్నప్పుడు నగర పంచాయతీని అభివద్ధి ఎందుకు చేయటం లేదని వారు ప్రశ్నించారు. డివైడర్ సెంటర్ లైట్లు మార్చడానికి నిచ్చెన కొనడానికి, పట్టణంలో డ్రైనేజీ నిర్మాణానికి, దోమల ముందు పిచికారీ చేయడానికి, ఫాగింగ్ మిషన్లు కొనటానికి డబ్బులు లేవని ఎందుకు చేబుతున్నారని నిలదీశారు. తూరలు వేయటానికి కూడా ప్రజల నుండి డబ్బులు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజల దగ్గర పనులు అధికంగా వసూలు చేస్తున్నారు. కానీ వారి సౌకర్యాలను మెరుగుపరచలేక పోతున్నారని ఆరోపిం చారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్, ఎఇ, టౌన్‌ప్లానింగ్ అధికారులు లేకపోవడం దురదృష్టకరమన్నారు. తిరువూరు పట్టణంలో 37 లేఅవుట్లు అనధికారికంగా ఉన్నప్పుడు సంబంధిత యజమానులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అధికార పక్షానికి చెందిన కౌన్సిలర్ ఎం.దుర్గారావు అధికారులను ప్రశ్నించారు. భూగర్భ జలాలు అడుగంటటంతో తిరువూరు పట్టణంలో తాగునీటి సమస్య తలెత్తుతుందని అధికారపక్షానికి చెందిన కౌన్సిలర్ పర్సా శ్రీనివాసరావు చెప్పారు. ప్రతి పక్ష సభ్యులు లేవనెత్తిన సమస్యలు వాస్తవమేనని వాటి పరిష్కారానికి కషి చేస్తామని అధికారులు కూడా వాటిపై దష్టి పెట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కమిషనర్ లోవరాజు కౌన్సిలర్లు అధికారులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి - అజిత్ సింగ్ నగర్ : నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్ కె.ప్రియాంక మాట్లాడుతూ జీవితాన్ని అర్ధాంతరంగా ముగించొద్దు అని మత్తు పదార్థాలకు బానిసలై జీవితంలో రన్ ఔట్ కావద్దు అని తెలిపారు. అనంతరం నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్ ఎస్‌కె.నజ్మా మాట్లాడుతూ ఈ మత్తు పదార్థాల వ్యసనం నుండి బైటకు తీసుకురావడానికి డీ-ఎడిక్షన్ చికిత్స ద్వారా సాధారణస్థితికి.. తీసుకురావచ్చన్నారు. మత్తుకు బానిసలైన వారిని కూడా డీ-ఎడిక్షన్ చికిత్స ద్వారా సాధారణ స్థితికి తీసుకొనిరావచ్చని ఈ చికిత్స అందించేందుకు 'నవజీవన్ బాల భవన్ సంస్థ వారు నూజివీడులో బోస్కో డీ-ఎడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసిందని



ఇలాంటి సమస్యలతో ఉన్న విద్యార్థులకు, యువతకు విజయవాడ పెజ్జోనిపేటలో ఏర్పాటు చేసిన 'నీతోడు' మానసిక వికాస కేంద్రాన్ని ఉచితంగా సంప్రదించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.శ్రీనివాస రావు, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

16న బంద్‌ను జయప్రదం చేయండి



జగ్గయ్యపేటలో...



మైలవరంలో...



నందిగామలో...



తిరువూరులో...

ప్రజాశక్తి - మైలవరం : ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ బందు, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని ఏపీరైతు సంఘం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పీవీ ఆంజనేయులు పిలుపు నిచ్చారు. స్థానిక గాంధీ గ్రంథాలయంలో శుక్రవారం గ్రామీణ బందును, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ప్రజా సంఘాలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరచకుండా మోసం చేస్తుందని విమర్శించారు. అన్ని రైతు, కార్మిక సంఘాలు, అసోసియేషన్లు, ఫెడరేషన్లు, వినియోగదారుల సంఘాలు, వత్తి సంఘాలు, ఉద్యోగ ఉపాధ్యాయ విద్యార్థి యువజన మహిళా తదితర సంఘాల వారందరూ పాల్గొని ఈ బందును జయప్రదం చేయాలన్నారు. గ్రామాల్లోని వారందరినీ ఐక్యం చేసి గ్రామీణ బందును విజయవంతం చేయాలని, అందుకోసం చేయవలసిన కార్యక్రమాల గురించి వివరించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ సుధాకర్ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎలమందారావు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మద్ది రెడ్డి మాధవరెడ్డి, వివిధప్రజా సంఘాల నాయకులు కష్ణారెడ్డి, సురేష్, లంక వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **నందిగామ :** 16న గ్రామీణ బంద్ జయప్రదం చేయాలని రైతు సంఘాల నాయకులు చనుమోలు సైదులు, చుండూరు సుబ్బారావు పిలుపునిచ్చారు. నందిగామ సుందరయ్య భవన్‌లో శుక్రవారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో రైతు, కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం అన్ని పంటలకు సి2+50 శాతం ప్రకారం మద్దతు ధరల చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నందిగామ కార్యదర్శి కటారపు గోపాల్, సిపిఎం నాయకులు సయ్యద్ ఖాసిం, మున్సిపల్ వర్కర్స్ నాయకులు సయ్యద్, సిపిఐ నాయకులు చామంతి, అంజి, లాజర్ తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** 16న జరిగే గ్రామీణ బందు, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని రైతు సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఐద్వా నాయకురాలు ఎస్.నాగమణి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి చుండూరు సుబ్బారావు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరచకుండా మోసం చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు శివాజీ, వెంకటేశ్వర్లు, సిఐటియు నాయకులు ధారా నాగేశ్వరావు, రైతు సంఘం నాయకులు లింగారావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కోట కృష్ణ, డి.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. **తిరువూరు :** వ్యవసాయం అంటే దండగని రైతులు అనుకునే విధంగా కేంద్రంలో మోడీ ప్రభుత్వ పాలన ఉందని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి పగడాల వీరాంజ నేయులు అన్నారు. ఈ నెల 16న జరనున్న గ్రామీణ పా రిశ్రామిక బంద్‌ను విజయవంతం చేసేందుకు ఐక్య కార్యచరణ కమిటీ అధ్వర్యంలో తిరువూరు సుందరయ్య విజ్ఞాన్ కేంద్రంలో శుక్రవారం సన్నాహక సమావేశం రైతు సంఘం సీనియర్ నాయకులు ఎస్.నాగేశ్వరరెడ్డి అధ్యక్షతన జరిగింది. ప్రజా సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా నాయకులు యలమంద, సిహెచ్.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

భువనేశ్వరి పరామర్శ

పెనుగంచిప్రోలు : నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా టిడిపి అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి శుక్రవారం మండల కేంద్రంలో పర్యటించారు. గతంలో చంద్రబాబు అక్రమ అరెస్టు నేపథ్యంలో మృతి చెందిన అలవాల గోపయ్య, కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించి కుటుంబ యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వీరి కుటుంబానికి రూ.మూడు లక్షలు ఆర్థిక సాయం అందజేశారు. **నందిగామ :** కోనాయపాలెం గ్రామంలో మృతి చెందిన వనపర్తి మల్లికార్జునరావు కుటుంబసభ్యులను నారా భువనేశ్వరి శుక్రవారం పరామర్శించారు. మల్లికార్జున రావు చిత్రపటానికి భువనేశ్వరి పూలమాల వేసి నివాళులర్పించారు. మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయ చెక్కును వారి భార్య కస్తూరికి అందజేశారు.

మామిడికి బీమా వర్తించాలి

ప్రజాశక్తి - విస్సన్నపేట : మామిడి పంటకు ఇన్సురెన్స్ స్కీమ్ వర్తింపజేయాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు దోర్నాల దామోదర్ రెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని విస్సన్నపేట 1 రైతు భరోసా కేంద్రం వద్ద మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం ఏర్పాటు చేశారు. అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడారు. మండల వ్యవసాయాధికారి రాజ్యలక్ష్మీ మాట్లాడుతూ ఇ-క్రాప్, ఇకెవైసి గడువు తేదీ ఫిబ్రవరి 15న రైతులందరు సంబంధిత రైతు భరోసా కేంద్రాల వద్ద ఇ-క్రాప్ నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఉద్యాన అధికారి నరేంద్ర కుమార్, వెటర్నరీ డాక్టర్ అవినాష్, మండలి సభ్యులు కాసర చెన్నారెడ్డి, కోటా శ్రీనివాసరావు, కె.వెంకటరత్నం ధారవతు రేక్యా పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో సచివాలయ ఉద్యోగి మృతి

ప్రజాశక్తి వత్సవాయి : చిల్లకల్లు- వైరా రహదారిపై, చిల్లకల్లు రోడ్డు ఐటిఐ కాలేజీ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వత్సవాయి మండలం లింగాల గ్రామ వైసిపి నాయకులు, సచివాలయ కన్వీనర్ అంబోజి వెంకటకృష్ణ శుక్రవారం మృతి చెందారు. ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్న కృష్ణ మృతదేహాన్ని నియోజకవర్గ యువనాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబు సందర్శించారు. కుటుంబ సభ్యులు సానుభూతి తెలిపారు.

పాఠశాలలో నులిపురుగుల మందులు

ప్రజాశక్తి - విస్సన్నపేట : విసన్నపేట మండలం చంద్రుపట్ల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశా లలో నులిపురుగుల నిర్మూలన దినోత్సవం జరిగింది. తదనంతరం విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలన మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుని నాగ మాధురి, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు ,ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు .

ఆటోడ్రైవర్లకు అవగాహన

ప్రజాశక్తి - నందిగామ : రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని నందిగామ ఆర్‌టిఒ ఎం.పద్మావతి పేర్కొన్నారు. శుక్రవారం నందిగామలో ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలపై అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా నంది గామ ఆర్‌టిఒ ఎం.పద్మావతి మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు క్రమశిక్షణతో వాహనాలు నడపాలని సూచించారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకో కూడదని అన్నారు. వాహనములకు సంబందించిన పత్రాలు ఫోర్స్‌లో ఉంచుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వాహన తనిఖీ అధికారి ఎంవిఎన్ రాజు, పరిపాలన అధికారి బి.ప్రభాకర లింగం, గౌసే డ్రైవింగ్ స్కూల్ ట్రైనీస్ పాల్గొన్నారు.

రైతులు, కార్మికుల సమ్మెకు మద్దతు

- బీమా ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి కిషోర్‌కుమార్

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : రైతంగానికి శాస్త్రీయమైన కనీస మద్దతు ధర, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాల పెంపు, కార్మికులకు కనీస వేతనాలు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ, పాత పెన్షన్ స్కీం పునరుద్ధరణ, 14 శాతం పిఎఫ్ వాటా యాజమాన్యాలు చెల్లించడం, ఎల్ఐసి లో నూతన నియామకాలు, ప్రీమియంలపై జీఎస్టీ రద్దు తదితర డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం తక్షణం సానుకూలంగా పరిష్కరించాలని అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం (ఎఐఐఇఎ) మచిలీపట్నం డివిజన్ ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్ డిమాండ్ చేశారు. డివిజన్ అధ్యక్షుడు జె. సుధాకర్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన నిరసన ప్రదర్శనలో జి. కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఈ సమస్యల పరిష్కారానికి కేంద్రం గత తొమ్మిది సంవత్సరాలలో చొరవ చూపలేదన్నారు. దేశంలో తొమ్మిదేళ్లలో లక్ష మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, రైతుల రుణమాఫీ చేయని ప్రభుత్వం, కార్పొరేట్లకు 15 లక్షల కోట్ల రూపాయల పన్ను రాయితీలు ఈ కాలంలో ఇచ్చిందన్నారు. తాజా బడ్జెట్లో ఉపాధి కల్పనకు, కార్మికులకు కనీస వేతనాలకు సంబంధించి, పాత పెన్షన్ స్కీం పునరుద్ధరణకు సంబంధించి ఎలాంటి ప్రతిపాదనలు లేవని అన్నారు. వేతన సవరణ కోసం తాము 18 నెలలుగా ఎదురుచూస్తున్నామని, పార్లమెంటరీ స్థాయీ సంఘం ఇన్సూరెన్స్ ప్రీమియంలపై జిఎస్టిని తగ్గించాలని సూచించిందని, అయినా ప్రభుత్వంనుంచి సానుకూల నిర్ణయాలు రాలేదన్నారు. ఈ నేపథ్యంలో భారత కార్మిక వర్గం, రైతాంగం ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మె కార్యక్రమానికి సంఘీభావం తెలుపుతున్నాన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో యూని యన్ నేతలు టి. చంద్ర పాల్, రాజశేఖర్, స్వామినాథ్, మాధుర్ పాల్గొన్నారు.



నిరసన నిర్వహిస్తున్న దృశ్యం

నిత్యావసర వస్తువులు అందజేత

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇటీవల వచ్చిన తుఫాన్ వల్ల నష్టపోయిన పేద రైతులకు నిత్యావసర వస్తువులు, దుస్తులను డిస్టిక్ గవర్నర్ ఎన్ శంకర్ గుప్తా అందజేశారు. శుక్రవారం స్థానిక బేతవోలు వాసుబాంబ సమీపంలో లయన్స్ క్లబ్ గవర్నర్ జే ఎన్ శంకర్ గుప్తా చేతులమీదుగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని, మహిళలకు చీరల పంపిణీ, పురుషులకు దుస్తులు పంపిణీ, నిత్యావసర వస్తువులను సుమారు 100 మందికి గుడివాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అందజేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు కష్ణ కిషోర్, డిసి ఎస్ చక్రధర్, రవీంద్ర, కార్యదర్శి యు సతీష్, కోశాధికారి వేణుగోపాల్, జోన్ చైర్మన్ అడబాల అప్పారావు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

15 నుంచి ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-ఉంగుటూరు : ఈనెల 15వ తేదీ నుండి ఆత్కూరు స్వర్ణభారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వర్ణభారతి ట్రస్ట్‌లో మొబైల్ ఫోన్ రెపైర్, హెటల్ మేనేజ్మెంట్, నర్సింగ్‌లలో రెండు నెలల శిక్షణ ప్రారంభం అవుతుందని నిర్వాహకులు శుక్రవారం తెలిపారు. ఈ శిక్షణ పూర్తిగా ఉచితం అని, ఉచిత భోజనం, దూర ప్రాంతం వారికి ఉచిత వసతి, శిక్షణ ఉంటుందన్నారు. అనంతరం సర్టిఫికెట్‌తో పాటు ఉద్యోగ అవకాశాల కల్పనలో ప్రాధాన్యత అని, ఈ శిక్షణ కు 10వ తరగతి వరకు చదివి 18 నుండి 35 వయస్సు వారు అర్హులని అన్నారు. వివరాలకు 9347897922 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

ఎస్‌పిని కలిసిన జనసేన నాయకులు

ప్రజాశక్తి - గుడివాడ : కష్ణాజిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అద్నాన్ అజ్మీని శుక్రవారం జనసేన నాయకులు సందు పవన్ ఆయన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తూము వెంకటరత్నం, నోబుల్ నాయుడు, నాగదాసి నవీన్ కుమార్, కాట్రు వంశీ, గుడివాడ సాయి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న న్యాయవాదుల నిరసన

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన భూహక్కు చట్టాన్ని రద్దు చేయకపోతే వచ్చే ఎన్నికలలో పాలకులకు పతనం తప్పదని మచిలీపట్నం న్యాయవాదుల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తుంగల హరిబాబు,కొట్టి రఘురాం లు పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మచిలీపట్నం జిల్లా కోర్టులో న్యాయవాదులు విధులు బహిష్కరించి శుక్రవారం పెద్ద ఎత్తున నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తుంగల హరిబాబు,కొట్టి రఘురాం లు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన భూ హక్కు చీకటి చట్టాన్ని రద్దు చేసేంత వరకు రాష్ట్రంలోని న్యాయవాదులు, న్యాయవాదుల గుమస్తాలు పోరాటాన్ని ఇంకా ఉధతం చేస్తామని పాలకులను హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో న్యాయవాదులు, కే ఆంజనేయులు, జి శ్రీనివాస్, నారగం మహేశ్వర రావు, యు శ్రీనివాస్, జీవీ రమణ, కూనపు రెడ్డి శ్రీనివాస్, కొనకళ్ళ రాధాకష్ణ, న్యాయవాదుల గుమస్తాలసంఘం నాయకులు, పి. వి. ఫణి కుమార్, కేఈ రామాంజనేయులు పాల్గొన్నారు.





ఇరిగేషన్ స్థలం ఆక్రమణ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ సమీపంలోని వైఎస్ఆర్ ఓవర్ బ్రిడ్జ్ పక్కా గల ఇరిగేషన్ స్థలం ఆక్రమణలకు గురి అవుతున్న ఇరిగేషన్ అధి కారులు పట్టించుకో కపోవడం లేదని స్థానికులు అంటు న్నారు. ఒక వ్యక్తి గతంలో ఆక్రమించుకొని రేకుల షెడ్డులో నివాసం ఉంటూ వ్యాపారం చేసుకుం టున్నాడు. మరలా అదే వ్యక్తి పక్కన గల స్థలాన్ని ఆక్రమించుకొని పక్కా నిర్మాణాన్ని శుక్రవారం చేపట్టాడు. ఇతర ప్రాంతాలకు సాగునీరు, ఆ సమీపంలోని కెనాల్ ద్వారా ఇరిగేషన్ అధికారులు అందజేస్తారు. అయితే ఈ ఆక్రమణ కారణంగా అనేక ఇబ్బందులు ఏర్పడే అవకాశాలు ఉన్నట్లు స్థానిక చెప్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పరిశుభ్రతను పాటించాలి

ప్రజాశక్తి-గన్నవరం : బాలికలు రుతుక్రమ సమయంలో పరిశుభ్రత తప్పక పాటించాలని పిన్నమనేని సిద్ధార్థ వైద్యురాలు డాక్టర్ నాగ మల్లిక తెలిపారు. స్థానిక జిల్లా పరిషద్ బాలికల పాఠశాల లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, గన్నవరం శాఖ ఆధ్వర్యంలో 'రుతుక్ర ్మంలో పరిశుభ్రత ' పై శుక్రవారం నిర్వహిం చిన అవగాహనా కార్యక్రమం లో ఆమె పాల్గొని ప్రసంగించారు. బాలికలు అనుసరించాల్సిన విషయాలను సంక్షిప్తంగా విశదీకరించారు. పిమ్మట బాలికల సందేహాలను నివత్తి చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రెడ్ క్రాస్ సొసైటీ గన్నవరం చైర్మన్ చిన్ని మాధవి యుక్త వయస్సులో పిల్లలు తీసుకోవాల్సిన పోషకాహారం గురించి వివరించారు. ఈ కార్య క్రమంలో డాక్టర్ మద్దుకూరి విజయకుమార్, ప్రధానోపాధ్యాయులు ఝాన్సి రాణి, గీత, వరలక్ష్మి పాల్గొన్నారు.

పివికి 'భారతరత్న' పట్ల హర్షం

ప్రజాశక్తి-అవనిగడ్డ : తొలి తెలుగు ప్రధాని పీవీ నరసింహారావుకు, హరిత ఉద్యమ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్ కు భారతరత్న పురస్కారాలు ఇవ్వడం పట్ల మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ప్రధాని నరేంద్ర మోడీకి కతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం గాంధీ క్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో పీవీ నరసింహారావు విగ్రహానికి స్వామినాథన్ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన పీవీకి ఆలస్యంగా నైనా న్యాయం జరిగిందన్నారు. అదేవిధంగా హరిత ఉద్యమ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్ కు భారత రత్న పురస్కారం లభించడం హర్షదాయకం అన్నారు. స్వామినాథన్ ఫౌండేషన్ ద్వారా దివిసీమ తీర ప్రాంతాల అభివద్ధికి మడ అడవుల పెంపకానికి స్వామినాథన్ ఎంతో కషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండలీ వెంకట్ రామ్, గాంధీ క్షేత్రం కమిటీ కార్యదర్శి మట్టి శ్రీనివాసరావు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, అశ్వరావు పాలెం గ్రామ సర్పంచ్ పంద్రాజు లంకమ్మ ప్రసాద్, బండే కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** భారతదేశ మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న ప్రకటించటం హర్షించదగిన పరిణామని పీవీ అభిమాన సంఘం నాయకులు, రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు నడకుదురు లీలా బ్రహ్మేంద్ర అన్నారు. శుక్రవారం చల్లపల్లిలో ఆయన మాట్లాడుతూ ఆర్థిక వేత్తగా, అపర చాణక్యునిగా పీవీ నరసింహారావు భారతదేశ ప్రగతికి బాటలు వేశారన్నారు.

మంచినీటి సరఫరాకు చర్యలు : ఎండిఒ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని కవుతరం గ్రామంలోని గ్రామపంచాయతీ కుళాయిల ద్వారా ప్రజలకు ఆకుపచ్చ, ఫిల్టర్ కానీ నీరు సరఫరా చేస్తున్నట్లు కొంతమంది గ్రామస్తులు ఇటీవల ఆందోళన చేశారు. ఈ నేపథ్యంలో ఎంపీడీవో దారపు శ్రీనివాస్ శుక్రవారం కుళాయలలో మంచి నీళ్ళ సరఫరాపై తనిఖీలు నిర్వహించారు. ప్రజలకు కుళాయిల ద్వారా వదిలే నీటిని పరిశీలించగా అవి ఫిల్టర్ చేసి శుభ్రం పరిచిన మంచినీటినే సరఫరా చేస్తున్నట్లు గుర్తించామన్నారు. మరింత పరిశుభ్రంగా అందే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి సిహెచ్ ఉమామహేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది బోర్ వర్క్స్ పాల్గొన్నారు.

పోగొట్టుకున్న పర్సు అందజేత

ప్రజాశక్తి పెదపారుపూడి : రోడ్డు మీద పోగొట్టుకున్న డబ్బుల పర్సును పోగొట్టుకున్న వ్యక్తికి అందించిన ఘటన పెదపారుపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మండల కేంద్రమైన పెదపారుపూడి గ్రామంలోని గుడివాడ-విజయవాడ రహదారి దగ్గర నాలుగు రోడ్ల కూడలిలో గ్రామానికి చెందిన పీటర్ అనే వ్యక్తి శుక్రవారం పర్సు పోగొట్టుకోగా ఆ పర్సు డ్యూటీలో ఉన్న పోలీసులకు దొరికింది. ఆ పర్సు ఎవరిది అని ఎంక్వైరీ చేయగా పీటర్ పరుసుగా గుర్తించి వెంటనే స్టేషన్ కు పిలిచి రైటర్ నాగమల్లేశ్వరరావు.. పీటర్‌కు పర్సును అందచేశారు. మానవత్వం చాటుకున్న పెదపారుపూడి పోలీసులను గ్రామస్తులు వాహనదారులు అభినందించారు.

విద్యార్థికి బహుమతి అందజేత

ప్రజాశక్తి-అవనిగడ్డ : దీన్ దయాల్ స్పర్శ యోజన కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ 1 నుండి పలు ద పాలుగా నిర్వహించిన ఆరవ తరగతి యూనిట్ సెగ్మెంట్‌లో పాల్గొని డివిజన్ మొదటి ర్యాంకు సాధించిన సెయింట్ ఆన్స్ విద్యార్థికు బహుమతి లభించినట్లు పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ మౌళి థామస్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం పాఠశాల వద్ద జరిగిన కార్యక్రమంలో అవనిగడ్డ పోస్ట్మాస్టర్ లు గిరీష్ బాజీ, బాబ్లీ స్టీఫెన్, పోస్ట్మాన్ నరేష్ ఆధ్వర్యంలో మొదటి ర్యాంకు సాధించిన విజేతకు బహుమతి అందజేశారు. మిగిలిన విద్యార్థులు కూడా ఇదే స్ఫూర్తితో మరిన్ని బహుమతులు సాధించాలని ప్రతిభావంతులై రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ అమలాపుష్పం వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ మోని తదితరులు పాల్గొన్నారు.



బహుమతి అందిస్తున్న దృశ్యం

ఉల్లిపాలెం రోడ్డు గుంతలు చదును

ప్రజాశక్తి-కోడూరు : వేణుగోపాలపురం-ఉల్లిపాలెం రహదారి తీవ్ర అధ్వాన స్థితికి చేరుకుని వాహనాలు వెళ్లాలంటే ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని స్థానిక జనసేన పార్టీ నేతలు అవనిగడ్డ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు మాదివాడ వెంకటకష్ణకు తెలియజేయగా వెంటనే స్పందించిన ఆయన రహదారిని పరిశీలించారు. అనంతరం మాదివాడ వెంకటకష్ణ సహకారంతో ఏర్పాటు చేసిన ట్రాక్టర్లతో రోడ్డు గుంతలను చదును చేయడంతో పాటు, రోడ్డుకు రెండు పక్కల ఉన్న ముళ్ళపదల చెట్లను తొలగించే కార్యక్రమానికి మాదివాడ వెంకటకష్ణ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వెంకటకష్ణ మాట్లాడుతూ కోడూరు మండలంలో సరైన రహదారులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణమే కోడూరు మండల వ్యాప్తంగా అధ్వానం గా వున్న రహదారులను బాగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మర్రే గంగయ్య, గ్రామ ప్రముఖులు అంద్రాజ్ వెంకట సుబ్బారావు, ఎంపిటిసి సభ్యులు లంకె భాస్కరరావు, జనసేన నేతలు పరిశె సుబ్రహ్మణ్య పాల్గొన్నారు.

'బాబు ష్యూరిటీ' కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ మూడవ వార్డులో టిడిపి జనసేన పార్టీ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకట్రావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి టిడిపి జనసేన పార్టీల ఆధ్వర్యంలో ఉమ్మడి మేనిఫెస్టో కు సంబంధించిన పథకాలు, సూపర్ సిక్స్ పేరుతో మినీ మేనిఫెస్టో మేనిఫెస్టోలోని పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, టిడిపి తెలుగు మహిళా నియోజకవర్గ అధ్యక్షురాలు బండే కనకదుర్గ, కమ్మిలి అన్నపూర్ణమ్మ, బచ్చు రఘునాథ్, అవనిగడ్డ ప్రకాశం, అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, గోపి మండలి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాన్ని చల్లపల్లిలోని అగ్రహారం 72వ బూతు పరిధిలో శుక్రవారం నిర్వహించారు. కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణి చేశారు. మండల టీడీపీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కష్ణాజిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు క్లస్టర్ ఇంచార్జ్ మోర్ల. శివ, బూత్ ఇంచార్జ్ పావులూరి రామకష్ణ, పట్టణ అధ్యక్షులు షేక్ నబి గోరి , ఎంపీటీసీ పైడి పాముల స్వప్న, మాజీ వైస్ ఎంపీపీ బోలం నాగమణి , పట్టణ ప్రధాన కార్యదర్శి అనగాని నాగేశ్వరరావు పాల్గొన్నారు.


ధర్నా చేస్తున్న దృశ్యం

జోనల్ పెన్షన్ ఆఫీస్ ఎదుట ధర్నా

ప్రజాశక్తి అజిత్ సింగ్ నగర్ : ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్ పెన్షన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇపిఎఫ్ పెన్షనర్లకు కనీస పెన్షన్ 9000 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జోనల్ పెన్షన్ ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రిటైర్డ్ ఫంక్షన్స్ అసోసియేషన్ కృష్ణాజిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ అఖిల భారత సంఘం పిలుపుమేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. 6న పెన్షన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి సంబంధిత అధికారికి వినతిపత్రం సమర్పించామని ఏడో తేదీన ధర్నా చౌక్‌లో రిలే నిరాహార దీక్ష నిర్వహించామన్నారు. 9న జోనల్ పెన్షన్ కార్యాలయం ఎదుట ధర్నా కనీస పెన్షన్ 9000 ఇవ్వాలని ప్రతి ఆరు నెలలకు డిఎ కలపాలని అందరికీ హయ్యర్ ఆప్షన్ హైయర్ పెన్షన్ ఇవ్వాలని కరోనాకాలంలో ఆపేసిన సీనియర్ సిటిజన్స్‌కి రైల్వేలో 50శాతం రాయితీని తిరిగి పునరుద్ధంచాలని ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని సభ్యులు పెద్ద ఎత్తున నినదించారు. పెన్షనర్లు రూ.వెయ్యికి, రూ.2 వేలకు బతుకుతారా అని కేంద్రాన్ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పి.అజయ్ కుమార్, ఎన్ఎ.శాస్త్రి, సిఐటియు కృష్ణా జిల్లా అధ్యక్షులు కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



దుర్గగుడికి యాత్రికుల రద్దీ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దర్శనానికి శుక్రవారం సందర్భంగా అమ్మవారి దర్శనార్థం అధిక సంఖ్యలో యాత్రికులు విచ్చేశారు. ఈ సందర్భంగా యాత్రికుల రద్దీ దృష్ట్యా ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు ఏర్పాట్లును పర్యవేక్షించారు. అంతేగాక ఈరోజు అమావాస్య మరియు శుక్రవారం సందర్భంగా నిత్య ఆర్జిత సేవల్లో యాత్రికులు విశేషంగా పాల్గొని శ్రీ అమ్మవారిని స్వామివారిని దర్శించుకున్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి - భవానీపురం : భవానీపురం పరిధిలోని 11 కె.వి. హైవే ఫీడర్ లైన్ల మరమత్తులలో భాగంగా ఈనెల 10వ తేదీ శనివారం ఉదయం 8.00 గంటల నుండి 10.00 గంటల (2గంటల) పాటు వెంకటేశ్వర ఫౌండ్రి రోడ్, హైవే రోడ్, వెంకటేశ్వర ఫౌండ్రి నుండి స్వాతి థియేటర్ వరకు, ఆశ్రమం రోడ్, బేతపూడి అరుణకుమారి రోడ్, బాజీ బాబా మందిరం రోడ్, సభాపతి రోడ్, ఔట్ ఏజెన్సీ మరియు మీరా సాహెబ్ రోడ్ వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విజయవాడ టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.వి.సుధాకర్ శుక్రవారం ఒ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

భద్రతా మాసోత్సవాలపై అవగాహన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా చిల్లకల్లు వైరా రోడ్ చిల్లకల్లు ఆటో స్టాండ్‌లో నిర్వహించారు. ఎంవిఐ యం.రవి కుమార్ రూల్స్ పాటిస్తూ సురక్షిత ప్రయాణం కొనసాగించాలని, అతివేగం, ఓవర్ టేకింగ్, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం చేయొద్దని తెలిపారు. చిల్లకల్లు వి.సతీష్, చిల్లకల్లు, వత్సవాయి, పెనుగంచిప్రోలు, కోదాడ ఆటో వర్కర్స్ యూనియన్స్, చిల్లకల్లు ఆటో స్టాండ్, ఆటో డ్రైవర్స్, కార్యాలయ సిబ్బంది సీనియర్స్ ఆలం, జి.విజయ భాస్కర్ పాల్గొన్నారు.

ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు

ప్రజాశక్తి - నందిగామ : ప్రాధాన్యత క్రమంలో వీరులపాడు మండల అభివృద్ధికి నిధులు ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఎంపిపి కోటేరు లక్ష్మీ పేర్కొన్నారు. ఎం.పి.పి.కోటేరు లక్ష్మి అధ్యక్షతన వీరులపాడు మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సర్వ సభ్య సమావేశంలో పలు శాఖలకు సంబంధించిన నివేదికలను అధికారులు సభకు సమర్పించారు. ఈ సందర్భంగా యం.పి.పి.కోటేరు లక్ష్మి మాట్లాడుతూ ప్రాధాన్యతా క్రమంలో వీరులపాడు మండలంలోని గ్రామా ల్లో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు వివరించారు. వివిధ గ్రామాల యం.పి.టి.సి.లు, సర్పంచ్‌లు, వీరులపాడు మండల సచివాలయాల కన్వీనర్ కోటేరు ముత్తారెడ్డి, యం. ఆర్.ఓ, తదితరులు పాల్గొన్నారు.

నాపై ఆరోపణలు నిరూపించాలి

ప్రజాశక్తి - భవానీపురం : గతంలో రూహుల్లా అనే ఆటో డ్రైవర్ వద్ద నుంచి తాను రూ.87 వేలు మోసం చేసి తీసుకున్నట్లు చేసిన ఆరోపణలను దమ్ముంటే పోతిన మహేష్ నిరూపించాలని, అలా చేస్తే తాను రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని, లేదంటే మహేష్ రాజకీయ సన్యాసం తీసుకుంటారా అని జనసేన నగర అధికార ప్రతినిధి షేక్ గయాసుద్దీన్ (ఐజా) సవాల్ చేశారు. శుక్రవారం భవానీపురంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఐజా మాట్లాడుతూ ఈ నెల ఏడో తేదీన తాను చేసిన రథయాత్ర విజయవంతం కావడాన్ని చూసి ఓర్వలేక పోతిన మహేష్, అతని అనుచరులు రెండేళ్ల క్రితం రూహుల్లా చెప్పిన మాటలను వక్రీకరించి మార్ఫింగ్ వీడియో పెట్టారని ధ్వజమెత్తారు. తన సంపాదనలో 80 శాతం పేద ప్రజలకు సేవలు అందిస్తున్నానని తెలిపారు. తమను వీడియోను తీసి మార్ఫింగ్ చేసిన విషయమై మహేష్‌ను అడగడానికి మహేష్ కార్యాలయానికి రుహుల్లా కుటుంబం వెళ్లగా వారిపై దాడి చేసి ఫోన్లు పగలగొట్టడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీస్ కమిషనర్ ఆఫీస్‌కు బాధితులను తీసుకువెళ్లి అక్కడే తేల్చుకుందాం రమ్మంటూ సవాల్ చేశారు. జనసేన పార్టీ ఆశయాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్న తనపై నింద వేస్తే జనసేన పార్టీపై, పవన్ కళ్యాణ్‌పై నిందలు వేసినట్లే అని హెచ్చరించారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ


మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం చేస్తున్న భువనేశ్వరి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఎపి స్కిల్ డవలప్మెంట్ స్కాంలో చంద్రబాబు అరెస్ట్ తట్టుకోలేక మృతిచెందిన టిడిపి కార్యకర్తల కుటుంబాలను నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి శుక్రవారం పరామర్శించారు. గౌరవరం గ్రామంలో మృతి చెందిన కుక్కల ప్రకాశరావు, బలుసుపాడు గ్రామంలో మతి చెందిన గండమాల వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి రూ.3 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. భువనేశ్వరిని చూసి కుటుంబాల సభ్యులు భావోద్వేగానికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీమంత్రి నెట్టెం శ్రీ రఘురాం, జగ్గయ్యపేట నియోజకవర్గం ఇంచార్జ్ జాతీయ తెలుగుదేశం కోశాధికారి శ్రీరామ్ రాజగోపాల్, తెలుగుదేశం సీనియర్ నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని), మాజీ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గద్దె అనురాధ, కట్ట నరసింహారావు, ముల్లంగి రామకష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




చెరువు సుందరీకరణను వేగవంతం చేయండి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : సుందరీకరణలో భాగంగా పట్టణంలోని ఊర చెరువు అభివృద్ధి పనులను శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను చెరువు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు చుట్టూ తిరిగి కాంట్రాక్టర్లకు పలు సూచనలు చేశారు. పనుల్లో వేగం పెంచాలని నాణ్యతలో ఎటువంటి రాజీ పడొద్దన్నారు. అనంతరం ఉదయభాను మాట్లాడుతూ మూడు కోట్లతో చేపట్టిన ఊర చెరువు సుందరీకరణ పనులు మరికొద్ది రోజుల్లో పూర్తిచేసి పట్టణవాసులకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ప్రస్తుతం సైడ్ గ్రిల్స్ ఏర్పాటు పనులు జరుగుతున్నాయని తెలిపారు. 45 లక్షల రూపాయలతో ఫుట్ పాత్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. చెరువు రూపురేఖలు మార్చేసి బోటింగ్, వాకింగ్ ట్రాక్, లైటింగ్, గ్రీనరీ తదితర అన్ని రకాల వసతులను కల్పించనున్నట్లు తెలిపారు.

రిటైర్డ్ ఉపాధ్యాయుడు మృతి

ప్రజాశక్తి - నందిగామ : రిటైర్డ్ ఉపాధ్యాయులు, ఎం.జి.హెచ్. స్కూల్ రిటైర్డ్ తెలుగు పండిట్ బోడపాటి లూకా పతి (90) శుక్రవారం మృతి చెందారు. లూకాపతికి నలుగురు కుమారులు, కుమార్తె ఉన్నారు. 45 సంవత్సరాలు పాటు విద్యా రంగంలో సేవలందించారు. లూకా పతి మతి పట్ల నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్ మోహన్ రావు, ఎంఎల్సి మొండితోక అరుణ్ కుమార్, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు జయరాజు, ఎంపై దాసు, పెసరమల్లి శేఖర్, పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు.


లూకాపతి ఫైల్ ఫొటో

ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లిలో వైసిపి ఆధ్వర్యంలో మైలవరం నియోజకవర్గ సమన్వయకర్త సర్నాల తిరుపతిరావుతో ఆత్మీయ సమావేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్లు, వైసిపి నాయకులు సర్నాల తిరుపతిరావును ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి సామాన్య వ్యక్తిని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం సంతోషకర మని అన్నారు. సమన్వయ కర్త సర్నాల తిరుపతి రావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మునిసి పాలిటీ కౌన్సిలర్లు, నాయ కులు, కార్య కర్తలు పాల్గొన్నారు.


ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న తిరుపతిరావు

జాతీయ నులిపురుగుల దినోత్సవం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని ధర్మవరప్పాడు తండా గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఫిబ్రవరి శుక్రవారం జాతీయ నులిపురుగులు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పవన్ కళ్యాణ్ విద్యార్థులకు నులిపురుగులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం నులిపురుగులు నివారణకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు.

నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో నాయి బ్రాహ్మణులకు వివిధ ఉన్నతమైన పదవులు కేటాయిస్తూ వారికి అన్ని విధాలుగా ప్రాధాన్యతను ఇస్తున్నారని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. పట్టణంలోని ఉదయభాను స్వగృహంలో ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం వారు రూపొందించిన నాయి బ్రాహ్మణ సంక్షేమ క్యాలెండర్ ను రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను ఆవిష్కరించారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి - గంపలగూడెం : నూతనంగా గంపలగూడెం వచ్చిన తహశీల్దార్ డి.సుగుణ శుక్రవారం పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. మండలంలోని కొత్తపల్లి, వినగడప, అనుములంక, కనుమూరు, గ్రామాల్లో పర్యటించి, పరిశీలించారు. చిన్నచిన్న సమస్యలు ఉన్నచోట పునరుద్ధరించాలని రెవెన్యూ, పంచాయతీ ఉద్యోగులను ఆదేశించారు.


క్రీడా పోటీలు ప్రారంభిస్తున్న వెంకట కృష్ణ

యువత ఐక్యతకు క్రీడా పోటీలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: యువతలో సమైక్యతా భావాలను పెంపొందించేందుకే క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని యువ నాయకులు సామినేని వెంకటకష్ణ ప్రసాద్ అన్నారు. పట్టణంలోని స్థానిక ఆర్టీసీ డిపో గ్రౌండ్‌లో యువనాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో దివంగత సర్దార్ సామినేని విశ్వనాథం పద్మావతమ్మ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను నియోజకవర్గ వెసిపి యువ నాయకులు సామినేని వెంకట కష్ణ ప్రసాద్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువతలో నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు క్రీడాపోటీలు నిర్వహించినట్లు తెలిపారు. జగ్గయ్యపేట నియోజకవర్గ వ్యాప్తంగా క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించామని తెలిపారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రెసిడెన్సియల్ స్కూల్ అండ్ కాలేజీలో శుక్రవారం బొండెడ్ లేబర్ నిర్మూలన సందర్భంగా లీగల్ లిటరసీ క్యాంపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేజిస్ట్రేట్ లు శ్రీమతి కె శ్రావణి, ఎం.శోభారాణి మాట్లాడుతూ బొండెడ్ లేబర్ నిర్మూలనకు చెప్పటవలసిన విధి విధానాలు తెలియచేశారు. పిల్లలు మానసికంగా దృఢంగా ఉండాలని చదువే దెయ్యంగా బ్రతకాలని, ఉన్నతా చదువులు చదివి మంచి పోసిషన్ లో ఉండాలని తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే లోక్ అదాలత్‌ని సంప్రదించొచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ ఎ.కాంతరావు, బార్ జాయింట్ సెక్రటరీ బలగం డి.రాజు, ఎ.జి.పి టి.ఎల్.నరసింహారావు, ప్యానెల్ లాయర్స్ ఎం.విజయ కుమారి, డి.నాగేశ్వరరావు మరియు లాయర్స్ శోభా తోరిని, కె.ప్రతాప్ రెడ్డి, ఎ.ప్రసాదరావు, ఎం.మురళి, కాలేజ్ ప్రిన్సిపాల్ సుజాత, విద్యార్థులు పాల్గొన్నారు.


ఆందోళన చేస్తున్న కార్మికులు, ఉద్యోగులు

వేతనాల కోసం ధర్నా

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి, డాక్టర్ ఎన్టీటీపీఎస్ బ్రాంచ్ ఆధ్వర్యంలో మెయిన్ గేటు వద్ద శుక్రవారం వేతనాల కోసం ధర్నా నిర్వహించారు. ఎన్‌టిటిపిఎస్ విద్యుత్ జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళన కార్యక్రమంలో ఇంజనీర్లు, ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని యాజమాన్యం కనీస నెలసరి వేతనాలు చెల్లించకుండా ఉద్యోగుల పట్ల వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ నినాదాలు చేశారు. అనంతరం జరిగిన సభలో ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు శ్రీధర్ మాట్లాడుతూ తొమ్మిదో తారీఖు వచ్చినా కూడా ఇంకా జీతాలు చెల్లించకపోవడం చాలా బాధాకరమని అన్నారు. రాష్ట్రానికి వెలుగులను ఇస్తున్న విద్యుత్ ఉద్యోగులకు సకాలంలో వేతనాలు, బకాయిలు చెల్లించేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. జెఎసి నాయకులు, ఆర్.శ్రీనివాసరావు, జె.శ్రీను, డివి రమణ, రాధాకష్ణ వెంకట్రావు, తదితరులు నిరసన వ్యక్తం చేశారు.

పాపవినాశనం వద్ద
అడ్డగోలుగా ఇసుక అక్రమ తవ్వకాలు

- వందల లారీల్లో అధికారుల కళ్లెదుటే తరలుతున్న వైనం
- పట్టించుకోని యంత్రాంగం



ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలంలోని పాపవినాశనం వద్ద కష్ణానదిలో భారీగా అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయి. పెద్ద పెద్ద టిప్పర్లతో అధికలోడుతో అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు జరుగుతున్నా, రెవెన్యూ, పోలీస్ అధికారులు పట్టించుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తుంది. 120 కి పైగా భారీ టిప్పర్లు నాలుగు భారీ ప్రొక్లైన్లతో కష్ణానదిని తవ్వేస్తూ కృష్ణమ్మకు కడుపుకోతను మిగులుస్తున్నారు. వివరాలలోకి వెళితే చెప్పుకోవడానికి, చదవడానికి లేనంతగా ఒక్క రోజులోనే కోట్లలో సంపాదించే ఆదాయం ఏదైనా ఉంది అంటే అది ఒక్క పాపవినాశనం క్వారీ మాత్రమే. సుమారుగా 40 రోజులు పైబడి సి.ఆర్.జెడ్ పరిధిలోని కృష్ణానదిలో రోజుకు 1000కి పైగా టిప్పర్లతో అక్రమార్కులు అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. ఈ తతంగం మొత్తం సంబంధిత శాఖలైన మైనింగ్, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులకు తెలిసినా, తెలియనట్టుగా చూసి చూడనట్లు వ్యవహరించడం పట్ల గ్రామస్తులు అధికారుల తీరును తప్పుపడుతున్నారు. తెలుగుదేశం, జనసేన పార్టీలు ఈనెల 6వ తేదీ మంగళవారం ఘంటసాల తహసిల్దార్ ను కలసి వినతి పత్రాన్ని అందజేశారు. ఘంటసాల మండలంలోని పాపవినాశనం, శ్రీకాకుళం గ్రామాల వద్ద కష్ణానదిలో అక్రమంగా జరుగుతున్న ఇసుక తవ్వకాలను నిలుపుదల చేయాలని తహసిల్దార్ ను కోరారు. దీనికి స్పందించిన తహసిల్దార్ గ్రామ రెవిన్యూ అధికారిని తవ్వకాల వద్దకు పంపగా, అక్కడ ఎటువంటి తవ్వకాలు జరగడం లేదని తనకు విఆర్ఓ చెప్పారని తహసిల్దార్ వెల్లడించారు. కానీ ఇందుకు విరుద్ధంగా 7వ తేదీ బుధవారం తవ్వకాలకు సిద్ధమైన వాహనాలను వీఆర్వో తూతూ మంత్రంగా నిలుపుదల చేసినట్లు వ్యవహరించాడు. సాక్షాత్తు వీఆర్వో ఉండగానే రెండు ప్రొక్లైన్లు ఇసుకను డంపింగ్ చేయడం గమనార్హం. సంఘటనా స్థలం వద్దకు చేరుకున్న జర్నలిస్టులు వీఆర్వో ను ఏమిటని వివరణ కోరగా పొంతన లేని సమాధానం చెప్పడం కొస మెరుపు. వీఆర్వో కరకట్టపై ఉన్న సమయంలోనే అతని ఎదుటే టిప్పర్లు తిరుగుతున్న చోద్యం చూస్తూ ఉండిపోయారు. ఎవరు వచ్చినా, అడ్డుపడినా తవ్వకాలు మాత్రం ఆపేది లేదంటూ బుధవారం మూడు గంటల సమయం నుంచి అక్రమ తవ్వకాలు ప్రారంభించారు.



ఇసుక కోసం వేచి ఉన్న లారీలు



ఇసుక లోడింగ్ చేస్తున్న క్రేన్

ఎటువంటి అనుమతులు లేకుండా కష్ణానదిలో జరుగుతున్న తవ్వకాలను మైనింగ్, రెవెన్యూ, పోలీస్ అధికారులు నిలుపుదల చేసి లంచాలు తీసుకుంటున్నారు అనే అపవాదును తొలగించుకోవాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.



కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి, గుడివాడరూరల్: ఎపిఎస్ఆర్టిసి కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎపిఎస్ఆర్టిసి కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ వి.తులసిరామ్, గుడివాడ డిపో గౌరవ అధ్యక్షులు అర్‌సిపి రెడ్డి శుక్రవారం డిపో సూపరిండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. గుడివాడ డిపోలో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులకు సర్క్యులర్ ప్రకారం కాంట్రాక్టర్ జీతాలు చెల్లించడం లేదన్నారు. ఈఎస్ఐ, పిఎఫ్ మొత్తాలు కార్మికుల ఖాతాలలో జమ అవుతున్నది లేనిది తెలియడం లేదని, ఈఎస్ఐలో కుటుంబ సభ్యులను చేర్చకపో వడంతో కార్మికులు ఇబ్బంది పడుతున్నారన్నారు. కార్మికులకు సంవత్సరానికి ఒకసారి పిఎఫ్, ఈఎస్ఐ రశీదులు ఇవ్వాలని, ప్రతి ఆరు నెలలకు ఒకసారి పెరిగే డిఎతో కలిపి చెల్లించాల్సిన జీతం సర్క్యులర్ నోటీసు బోర్డులో పొందుపరచాలన్నారు. ప్రతి నెల పదవ తేదిలోపు జీతాలు చెల్లించి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

ధాన్యం శాంపిల్స్ సక్రమంగా తీయడంలేదని ఆందోళన

ప్రజాశక్తి-ఉయ్యూరు : ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైతు భరోసా కేంద్రాల్లో టెక్నికల్ అసిస్టెంట్ ధాన్యం శాంపిల్స్ సక్రమంగా తీయకపోవడం వల్ల నష్టపోతున్నామని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో శుక్రవారం జరిగిన మండల వ్య వసాయ సలహామండలి సమావేశంలో రైతు భరోసాకేంద్రంలో ధాన్యం శాంపిల్ తీయ డంలో టెక్నికల్ అసిస్టెంట్ నిర్వాకం వల్ల బస్తాకు రూ.200 వరకు నష్టపోతున్నామని ఆగ్రహం వ్యక్తంచేశారు. గండిగుంట రైతు భరోసాకేంద్రంలో శాంపిల్ సరిగా తీయక పోవడంవల్ల బస్తా రూ. 1240 లకే అమ్మవలసి వచ్చిందని రైతు కొల్లి రాధాకష్ణ ఆం దోళన వ్యక్తంచేశారు. మరో రైతు నాదెళ్ళ సుబ్బారావు ధాన్యం ఎనాలిసిస్ చేసి బస్తాకు రూ. 1200 పడుతుందని చెప్పారని, అమేర ఆన్లైన్ చేసి దోసపాడు సత్యనారాయణ ట్రేడర్స్ మిల్లుకు పంపగా రూ.1400 చొప్పున ధర కట్టి ధాన్యం దిగుమతి చేసుకున్నారని, టెక్నికల్ అసిస్టెంట్ ఎనాలిసిస్చేసి రూ. 1200 వస్తాయని చెప్పిన ధాన్యానికి రూ.1400 ఆన్లైన్ కాగా రూ.200 వ్యత్యాసం ఉందని సమావేశం దష్టికి తీసుకువచ్చారు. టెక్నికల్ అసిస్టెంట్ సరిగా శాంపిల్స్ తీయకపోవడంవల్ల రైతులు నష్టపోతున్న పరిస్థి తులు కొనసాగుతున్నాయని, ఈవిషయంపై చర్యలు తీసుకోని పక్షంలో జిల్లా ఉన్నతాధి కారులకు ఫిర్యాదుచేస్తామని మండల వ్యవసాయ ఇన్చార్జ్ అధికారి గణేశ్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. వ్యవసాయ సలహామండలి సభ్యుడు గొల్లపూడి వేణుబాబు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో ఫిర్యాదుచేస్తున్న రైతు కొల్లి రాధాకృష్ణ

ఎన్నికల నిర్వహణపై జెసి సమీక్ష

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : రాబోవు సాధారణ ఎన్నికలను ప్రశాంతంగా స్వేచ్ఛగా సజావుగా నిర్వహిం చేందుకు సంసిద్ధం కావాలని సంయుక్త కలెక్టర్, మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గం ఏఆర్ఓ, గీతాంజలి శర్మ ఎన్నికల అధికారులకు సూచించారు. శుక్రవారం నగరంలోని కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో వారు జిల్లా రెవెన్యూ అధికారి కే. చంద్రశేఖర రావు, అదనపు పోలీసు అధికారి జీ. వెంకటేశ్వరరావుతో కలిసి ఎన్నికల ఆర్ఓలు, ఈఆర్ఓలు, నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఏఆర్ఓ గీతాంజలి శర్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారికి అప్పగించిన విధులను సజావుగా నిర్వర్తిం చాల న్నారు. జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖర రావు మాట్లాడుతూ జిల్లాలో ఎన్నిక ^లను సజావుగా నిర్వహించేందు కోసం జిల్లా ఎన్నికల అధికారికి వివిధ ఎన్నికల అంశాల్లో సహకారం అందించడానికి 16 మంది సీనియర్ అధికారులను నోడల్ అధికారులుగా నియమించామన్నారు.

ప్లాస్టిక్ వ్యర్థాల అనర్థాలపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి-ఉంగుటూరు : ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణ సమస్య, సమతుల్యం దెబ్బతింటుందని ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి హరిబాబు అన్నారు. ఎన్ ఎస్ ఎస్ స్పెషల్ క్యాంపు లో భాగంగా శుక్రవారం మండలంలోని నారయ్య అప్పారావుపేటలో ఉషారామ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ప్లాస్టిక్ వ్యర్థాల ద్వారా వచ్చే ప్రమాదాలను ప్రజలకు వివరించి నిర్మూలించే ఆలోచన కల్పిస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్ నాగరాజు అధ్యక్షతన జరిగిన సభలో రాంబాబు మాట్లాడుతూ ప్రపంచం మొత్తం ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయిందని, దీని వల్ల పర్యావరణానికి తద్వారా ప్రజలకు, జంతువులకు, వ్యవసాయ భూములకు తీరని నష్టం వాటిల్లుతుందని అన్నారు. దీనిని అందరూ అర్థం చేసుకుని ప్లాస్టిక్ వినియోగాన్ని నిర్మూలనకు సహకరిం చాలని అన్నారు. ప్రతి ఇంట్లోనూ,పచారీ దుకాణాల్లో,బడ్డీ కొట్టుల్లో వ్యర్థాలు వేయడానికి ఒక డబ్బా ఏర్పాటు చేసుకుని దానిని రోడ్ల వెంట, కాలువలో వేయకుండా వ్యక్తిగత బాధ్యత తో కాల్చివేయాలని తద్వారా ప్లాస్టిక్ నిర్మూలనకు పర్యావరణ పరిరక్షణ కు సహకరించిన వారవుతారని అన్నారు. సర్పంచ్ నాగరాజు మాట్లాడుతూ ఉషారామ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు యాజమాన్యం విద్యతో పాటు సమాజ పరిరక్షణ, సామాజిక బాధ్యత లాంటి అంశాలపై అవగాహన కల్పించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు జె దుర్గా,కె వి నాగబాబు పాల్గొన్నారు.





ఆటో డ్రైవర్లకు సూచనలు సలహాలు చేస్తున్న ఎంవిఐ శ్రీనివాసరావు

రోడ్డు భద్రతపై అవగాహన తప్పనిసరి : ఎంవిఐ

ప్రజాశక్తి - గుడివాడ : ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రతపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎన్ యు ఎన్ శ్రీనివాసరావు ఆదేశించారు. గుడివాడ బస్టాండ్ ఎదురుగా రహదారి భద్రత మాసోత్సవాలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ వాహనం నడిపేటప్పుడు డ్రైవర్లు అజాగ్రత్తగా ఉండడంవల్ల ప్రమాదాలు జరుగుతాయన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం, ఓవర్ లోడింగ్ చేయడం, మద్యం తాగి నడపడం వంటివి చేయడం వల్ల చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు సంగీతరావు, నారాయణస్వామి ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



వసతి గృహానికి ఇన్వర్టర్ బహూకరణ

ప్రజాశక్తి- గన్నవరం : గన్నవరం మండలం దావాజీ గూడెం గ్రామంలోని ఎస్సీ బాలికల వసతి గహానికి దాత కందిమల్ల శ్రీనివాసరావు 25 వేల విలువైన యాన్వర్టర్ ను శుక్రవారం అందజేశారు. ఎంపీపీ అనగాని రవి, వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గహాల్లో సదుపాయాల కల్పనకు దాతల సహకారం ఎంతో అవసరమన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలలతో పాటు పాస్టర్ల అభివద్ధికి సముచిత ప్రాధాన్యత ఇస్తున్నారని మంచి చదువు వచ్చేలా చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు పెద్దలు పాల్గొన్నారు. దాతను హాస్టల్ సిబ్బంది సన్మానించారు.



నిత్యావసర సరుకుల పంపిణీ కిట్టు అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నిరుపేదలకు లయన్స్ క్లబ్ చేయూత

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : ఇటీవల సంభవించిన మిచాంగు తుఫాన్ వల్ల పూర్తిగా నష్టపోయిన నిరుపేద కుటుంబాలను గుర్తించి ఉయ్యూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 30 నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకుల కిట్లను అందించారు. మండలంలోని యాకమూరు గ్రామంలో సుధీర్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం లయన్స్ జిల్లా గవర్నర్ జె.ఎన్. శంకర్ గుప్తా చేతుల మీదగా ఈ కిట్లను పంపిణీ చేశారు. సాయం అందించడంలోను ఆపద సమయంలో అవసరమైన వారికి చేయుతనివ్వటంలో ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సేవా సంస్థ లయన్స్ క్లబ్ ఎప్పుడు ముందుంటుందని లయన్స్ జిల్లా గవర్నర్ జె.ఎన్. శంకర్ గుప్తా అన్నారు. ఈ సంద్భంగా ఎర్పాటు చేసిన సభకు లయన్స్ క్లబ్ ఆఫ్ ఉయ్యూరు ప్రెసిడెంట్ యం.డిఇస్మాయిల్ అధ్యక్షత వహించారు. క్యాబినెట్ ట్రెజరర్ నూకల వెంకట సాంబశివరావుపర్యవేక్షణలో సరుకులు, వస్తువుల కిట్ ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ జిల్లా ప్రతినిథులు కొల్లి.యన్.వి.రామకష్ణ ప్రసాద్, చెన్నారెడ్డి, శ్రీనివాసరెడ్డి, యం.చక్రధర్, ఎం.రవీంద్రరావు ,కె.వి.రామారావు, లయన్స్ స్థానిక ప్రతినిథులు పాల్గొన్నారు.

నిర్బంధంపై ఆశాల ఆగ్రహం

ప్రజాశక్తి – విజయవాడ : ఆశా వర్కర్ల చలో విజయవాడ సందర్భంగా ప్రభుత్వం పోలీసులను ప్రయోగించి ఆశాలను నిర్బంధించడాన్ని నిరసిస్తూ శుక్రవారం విజయవాడ లెనిన్ సెంటర్లో ఆశా కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. విజయవాడ కార్యక్రమానికి ఒకరోజు ముందే రాష్ట్రవ్యాప్తంగా పోలీసులు ఆశా కార్యకర్తలను అరెస్టు చేయడాన్ని ఖండించారు. అరెస్టు చేసి స్టేషన్లకు తరలించి అర్ధరాత్రి 11 గంటల వరకు పోలీస్ స్టేషన్లలో నిర్బంధించారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వర రావు, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎ.కమల, సిఐటియు జిల్లా కార్యదర్శి ఇవి.నారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె కళ్యాణ్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు పి.శ్రీలక్ష్మి, దయామనీ, హవీల కుమారి, కుమారి, గౌసియా, దుర్గ, షహెన తదితరులు పాల్గొన్నారు.

బెంజ్ సర్కిల్ సర్వీస్ రోడ్‌ను త్వరగా పూర్తి చేయండి

ప్రజాశక్తి – విజయవాడ : బెంజిసర్కిల్ సర్వీస్ రోడ్‌ను త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి ఎన్‌హెచ్‌ఎఐ, ఎపిసిపిడిసిఎల్ శాఖల సమన్వయం ఉండాలని విజయవాడ నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. శుక్రవారం ఆయన ఈ సర్వీస్ రోడ్డును ఎన్‌హెచ్‌ఎఐ మేనేజర్, ఎపిసిపిడిసిఎల్ ఎఇ, సిఐతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్వప్నిల్ మాట్లాడుతూ రోడ్డు పూర్తి చేసిన తర్వాత కాలుష్యాన్ని తగ్గించే దిశగా, గ్రీనరీని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఇఇ–3 చంద్రశేఖర్, ఇఇ (పార్క్స్) ఏఎస్ఎన్ ప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

'డయల్ యువర్ పోలీస్ కమిషనర్'కు 11 ఫిర్యాదులు

ప్రజాశక్తి - విజయవాడ : 'డయల్ యువర్ పోలీస్ కమిషనర్' కార్యక్రమాన్ని శుక్రవారం ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా నిర్వహించారు. ఉదయం 11 నుంచి 12 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సమస్యలు, అసాంఘిక శక్తులు, కుటుంబ కలహాలు, ఆర్థికనేరాలు, స్థలం తగాదాలు తదితర విషయాలపై మొత్తం 11 కాల్స్‌ను స్వీకరించారు. కమిషనర్ సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఒలు, ట్రాఫిక్ అధికారులతో మాట్లాడి ఆయా సమస్యలను చట్టపరిధిలో పరిష్కరించే దిశగా ఆదేశాలు జారీ చేశారు.



ఆరోగ్యకర సమాజానికి ప్రతిష్టాత్మక కార్యక్రమాలు

రాష్ట్ర వైద్య, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జె.నివాస్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పెద్దఎత్తున నిర్వహిస్తోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జె.నివాస్ అన్నారు. శుక్రవారం విజయవాడ పటమట లంక, శ్రీ కొమ్మా సీతారామయ్య బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జె.నివాస్...చిన్నారులకు అల్బెండజోల్ మాత్రలు అందించారు. ఈ సందర్భంగా నివాస్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 1.29 లక్షల సంస్థల్లో, దాదాపు 1.32 కోట్ల మంది పాఠశాల, కళాశాల విద్యార్థులకు మాత్రలను పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు మాట్లాడుతూ శుక్రవారం 1–19 ఏళ్ల వయసు వారందరికీ అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్నామని, మిగిలి పోయిన వారికి ఈనెల 16న ఇస్తామని తెలిపారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ తినే తిండి ఒంటికి పట్టి ఎదుగుదల బాగుండాలంటే తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి విజయవాడ తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి దేవినేని అవినాష్, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, ఆర్‌బిఎస్‌కె స్టేట్ నోడల్ అధికారి డాక్టర్ ఇ.ప్రశాంత్, డిఎంహెచ్‌ఒ డాక్టర్ ఎం.సుహాసిని, ఐసిడిఎస్ పీడీ జి.ఉమాదేవి, డిఎస్ఇఒ యువి.సుబ్బారావు, పాఠశాల హెచ్ఎం ఎ.లక్ష్మీకుమారి పాల్గొన్నారు.

విఎంసి కమిషనర్‌ను కలిసిన మున్సిపల్ కార్మికులు

ప్రజాశక్తి - విజయవాడ : మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన శుక్రవారం విఎంసి కమిషనర్‌ను మున్సిపల్ కార్మికులు కలిసి పలు సమస్యలను విన్నవించారు. 17 రోజుల సమ్మె జీతం, ఆదివారం, గురువారం సెలవు లేకుండా పనులు చేయాలని శానిటరీ ఇన్స్పెక్టర్లు కార్మికులపై ఒత్తిడి తేవడం గురించి వివరించారు. కమిషనర్ స్పందించి వారం రోజుల్లో ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర అధ్యక్షులు ఎస్.జ్యోతిబాసు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ టి.ప్రవీణు, కోశాధికారి స్టీఫెన్ బాబు, నగర నాయకులు టి తిరుపతమ్మ, జికష్ణవేణి, పార్క్ చిన్న, వాటర్ సెక్షన్ జైపాల్, సిహెచ్ నరేష్ పాల్గొన్నారు.

బెంగాలీ సంస్కృతికి అద్దం పట్టిన 'ఖోనా'

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : 'ఖోనా' నాటకం బెంగాలీ సంస్కృతికి అద్దం పట్టింది. చారిత్రాత్మక సంఘటనలతో కూడిన ఈ నాటకంలోని ప్రతి సన్నివేశాన్ని ప్రేక్షకులు చక్కగా ఆస్వాదించారు. నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా, భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భాషా సాంస్కృతి శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ నాటక ప్రదర్శనల్లో భాగంగా నాలుగో రోజు శుక్రవారం ఖోనా నాటకాన్ని ప్రదర్శించారు. బెంగాలీ భాషలో సాగిన ఈ నాటకం డ్యూల్నగర్లోని చంద్రకేతుగర్ కేంద్రంగా మొదలయ్యి . రాజు దర్శకేతువు పరిపాలనలో ఆస్థాన జ్యోతిష్కునిగా ఉన్న వరాహ తన భార్య కుమారుడైన మిహిర్కు జన్మనిస్తూ మరణించడం, వరాహ మిహిర్ జన్మ జాతకాన్ని తప్పుగా లెక్కించి ఆయుష్ పదేళ్ళే ఉందనే అభిప్రాయానికి వచ్చి, రాగి పాత్రలో నవజాత శిశువుని పుట్టిన జాతకంతోపాటు



విద్యధరి నదిలోకి వదిలేస్తాడు. 25 సంవత్సరాల తర్వాత, లీలావతి అనే జ్యోతిష్యురాలు (ఖోనా) మిహిర్ని తన తండ్రిద్వారా డ్యూల్నగర్ రాయల ఆస్థానానికి జ్యోతిష్కులుగా పట్టాభిషేకం పొందుతారు.

మొదటిపేజీ తరువాయి

భువనేశ్వరి అసహనం

సమన్వయకర్తగా వసంత కృష్ణ ప్రసాద్‌ను కాదని జడ్‌పిటిసి తిరుపతిరావును ఆ పార్టీ అధిష్టానం నియమించింది. దీంతోపాటు ఎప్పుటి నుండో వైసిపి పట్ల అసంతృప్తిగా ఉన్న వసంత...తిరుపతిరావు నియామకాన్ని సాకుగా చూపి టిడిపిలోకి వెళ్లే ప్రయత్నాలు చేస్తున్నారని ప్రచారం జరుగుతోంది. అంతేగాక మళ్లీ మైలవరం నుండి టిడిపి తరపున బరిలోకి దిగుతారని అంటున్నారు. దీంతో దేవినేని ఉమా అసంతృప్తిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో వసంతపైన, టిడిపిపైనా విమర్శనాస్త్రాలు సంధించారు. ఉమా చేసిన వ్యాఖ్యలు అధినేత చంద్రబాబు దృష్టికి వెళ్ళినట్లు, ఆయన ఉమా తీరును తప్పుపట్టినట్లు ఆ పార్టీ నాయకులే ప్రచారం చేస్తున్నారు. మైలవరం టిడిపి టికెట్ ఈసారి ఉమాకు లేదని అధిష్టానం చెప్పినట్లు కూడా ప్రచారం జరుగుతోంది. అందుకే దేవినేని ఉమా తన అనుచరులతో భువనేశ్వరిపై పై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేశారని ఆ పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. 1999 నుండి రెండు సార్లు నందిగామ నుండి, 2019 వరకు రెండుసార్లు మైలవరం నుండి మొత్తం 20 ఏళ్లపాటు ఎంఎల్‌ఏగా, గత టిడిపి ప్రభుత్వ హాయంలో ఐదేళ్లపాటు మంత్రిగా వ్యవహరించి ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఉమా అన్నీ తానై వ్యవహరించారు. టిడిపిలో చంద్రబాబు తర్వాత తానే అన్నట్లు ఒక వెలుగు వెలిగారు. కొంతమందికి టికెట్లు ఇప్పించిన ఉమా...ఇప్పుడు తన టికెట్ కోసమే అష్టకష్టాలు పడాల్సి వస్తోందని ఆ పార్టీ శ్రేణులు వ్యాఖ్యానిస్తున్నాయి. బళ్లు ఓడలు కావటం, ఓడలు బళ్లు కావటం అంటే ఇదేనేమో అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

గుర్రుగానే మల్లాది

ఏర్పాటైన సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గంలో విష్ణు అక్కడి నుండి రెండుసార్లు గెలుపొందారు. 2009లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందారు. పిఆర్‌పి నుంచి బరిలోకి దిగిన వంగవీటి రాధాకృష్ణపై 848 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 2019లో వైసిపి తరపున పోటీ చేసి టిడిపి అభ్యర్థి బోండా ఉమాపై 25 ఓట్ల మెజారిటీతో గెలిచారు. రెండుసార్లు గెలిచిన తనకు ఈసారి కూడా సీటు ఖరారు అవుతుందనుకున్న సమయంలో ఆయనకు వైసిపి అధిష్టానం రిక్తహస్తం చూపింది. దీంతో మల్లాది కాంగ్రెస్‌లోకి వెళ్తారని, లేకపోతే స్వతంత్రంగానైనా పోటీ చేస్తారనే ప్రచారం కూడా సాగింది. ఆ తర్వాత వెలంపల్లి, విష్ణు పలుసార్లు సమావేశమైనా ఇంకా వారి మధ్య గ్యాప్ కొనసాగుతోందని విష్ణు సన్నిహితులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో వెలంపల్లి ఎలా ముందుకు వెళతారో వేచిచూడాల్సిందే.

డాక్టర్ జ్యోతి సేవలు ఎనలేనివి

నిర్మాణానికి, చారిటబుల్ ట్రస్టు ద్వారా ఎందరికో సేవలు చేసేందుకు వెచ్చించడం ఆమె నిస్వార్థ సేవకు తార్కాణమన్నారు. ఉయ్యూరులో తన తల్లిదండ్రుల పేరుతో విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటుచేసి తద్వారా మహిళలకు కుట్టు, అల్లికలు శిక్షణ నివ్వడం సంతోషకరమన్నారు. నాగళ్ల రాజేశ్వరమ్మ జానకి రామయ్య విజ్ఞాన కేంద్రం బాధ్యులు కోసూరి శివనాగేంద్రం అధ్యక్షతన జరిగిన ఈ సభలో మహిళా నాయకురాలు కె.స్వరూపరాణి, డాక్టర్ జ్యోతి ట్రస్టు బాధ్యులు డాక్టర్ చంద్రశేఖర్రావు, అరుణకుమారి, ఆర్.రఘు, పిన్నమనేని చంద్రమోహన్, బాలోత్సవ కమిటీ కన్వీనర్ కె.విశ్వమోహన్, నర్రా సుధారాణి, స్వర్ణలత తదితరులు పాల్గొని జ్యోతి సేవలను కొనియడారు. ఈ సందర్భంగా టైలరింగ్ శిక్షణలో వత్తి విద్యా కోర్సు పూర్తిచేసిన మహిళలకు విజ్ఞాన కేంద్రం తరుపున ధృవపత్రాలను అందజేశారు.

సాగు ఖర్చులకు అనుగుణంగా పంట రుణాలు : కలెక్టర్

వివరాలను పరిశీలించి.. తదుపరి 2024–25 ఆర్థిక సంవత్సరంలో సాగు ఖర్చు, దిగుబడి విలువ అంచనాల ఆధారంగా నిర్ణయించాల్సిన రుణ పరిమితిపై వ్యవసాయం, ఉద్యాన, మత్స్య తదితర శాఖల అధికారులు తమ అభిప్రాయాలను సమావేశం ముందుంచారు. కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని జిల్లాస్థాయి సాంకేతిక కమిటీ ద్వారా 2024–25కుగాను వరికి రుణ పరిమితి రూ.42 వేలు, మిరప (డ్రై)కు రూ.95 వేలు, మిరప (ఇరిగేటెడ్)కు రూ.లక్ష, మామిడికి రూ.41 వేలు, ఆయిల్‌పామ్‌కు రూ.75 వేలు, పట్టు పురుగుల పెంపకానికి రూ.లక్ష...ఇలా వివిధ పంటలు, వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలకు రుణపరిమితిని ప్రతిపాదించినట్లు తెలిపారు. వీటిని రాష్ట్రస్థాయి సాంకేతిక కమిటీకి పంపనున్నట్లు తెలిపారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ (రుణ పరిమితి)కి అదనంగా 30 శాతం వరకు బ్యాంకులు రుణాలు మంజూరు చేసేందుకు అవకాశముందన్నారు. ఈసమావేశంలో ఎల్‌డీఎం కె.ప్రియాంక, కష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ సీఈవో ఎ.శ్యామ్ మనోహర్, జీఎం బి.ఎల్.చంద్రశేఖర్, జీఎం ఎన్.రంగబాబు, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.నాగమణెమ్మ, జిల్లా ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, జిల్లా మత్స్యశాఖ అధికారి వి.పెద్దిబాబు, జిల్లా సెరికల్చర్ అధికారి ఎన్.సత్యనారాయణ, ప్రగతిశీల రైతులు ఎస్‌వీ రమేష్ బాబు, బి.నాగిరెడ్డి, ఎస్‌బిఐ, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐవోబీ, యూకో తదితర బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

మార్చిలో పకడ్బందీగా పదో తరగతి పరీక్షలు : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : వచ్చే నెల మార్చి 18వ తేదీ నుంచి 30 వ తేదీ వరకు నిర్వహించనున్న 10వ తరగతి పరీక్షలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి ఛాంబర్ లో వివిధ శాఖల సిబ్బందితో పదో తరగతి పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. తొలుత జిల్లా విద్యాశాఖాధికారిణి తాహెరా సుల్తానా ఎస్ఎస్‌సి మార్చి 2024 పరీక్షలకు సంబంధించి నివేదిక కలెక్టర్ కు సమర్పించారు. కష్ణాజిల్లాలో 10 వ తరగతి పరీక్షలకు మొత్తం 26,507 మంది హాజరుకానున్నారని, వీరిలో బాలురు 14,455 మంది, బాలికలు 12,052 మంది



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పి.రాజాబాబు

ఉన్నారని, వీరిలో రెగ్యులర్ విద్యార్థినీ విద్యార్థులు 21,458 మంది అని అలాగే ప్రైవేట్ విద్యార్థిని విద్యార్థులు మొత్తం సంఖ్య 5, 049 మంది హాజరవుతున్నట్లు ఆమె చెప్పారు. జిల్లాలో 151 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలు రోజుమార్చి రోజు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 వరకు జరుగుతాయన్నారు. విద్యార్థులను 8.45కు కేంద్రాల్లోకి అనుమతిస్తామన్నారు. ఆలస్యంగా వచ్చిన వారిని కేంద్రంలోకి అనుమతించేది లేదని ఆమె స్పష్టం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు మాట్లాడుతూ, సరిగ్గా ఎన్నికల ముందు నిర్వహించే పదవతరగతి పరీక్షలను ఎంతో జాగ్రత్తగా నిర్వహించాలని అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండి ఎటువంటి పొరబాట్లు దొర్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (అడ్మిన్) జి వెంకటేశ్వరరావు, డిఆర్ఓ కె. చంద్రశేఖరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ జి. గీతాబాయి, పాల్గొన్నారు.



కంకిపాడులో నిరసన చేస్తున్న ఆశా కార్యకర్తలు

ఆశా వర్కర్ల నిరసన


ప్రజాశక్తి-కంకిపాడు : ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధ కంకిపాడు మండల అధ్యక్ష కార్యదర్శులు ఆధ్వర్యంలోశుక్రవారం కంకిపాడు సెంటర్లో మానవహారం, రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ కంకిపాడు మండల అధ్యక్షురాలు సంధ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యమాన్ని అణిచి వేయడానికి ఎన్ని అడ్డంకులు సష్టించినా తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ కంకిపాడు మండల కార్యదర్శి కరుణ, కంకిపాడు మండల ఆశ వర్కర్ యూనియన్ సిఐటియు అనుబంధ సభ్యులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న ఆశా వర్కర్ల జీతాలు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, వీరంగికిలాకు సెంటర్ వద్ద ఆశ వర్కర్లు ధర్నా నిర్వహించారు. మండలంలోని తాడంకి, మంటాడ, లంకపల్లి గ్రామాలకు చెందిన ఆశాలు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ధర్నాలో ఆశా కార్యకర్తలు మంగమ్మ, చంటి, కోమలి, జ్యోతి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



పమిడిముక్కల మండలంలో...

ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ పరిశీలన

ప్రజాశక్తి-ఘంటసాల : నవరత్నాలు - పేదలందరికీ ఇల్లు పథకంలో భాగంగా నివేశనా స్థలాలు పొందిన లబ్ధిదారుల ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ వేగవంతంగా పూర్తి చేయాలని ఘంటసాల మండల పరిషత్ అభివద్ధి అధికారిణి శేషమాంబ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని చిట్టూర్పు సచివాలయంలో జరుగుతున్న ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆమె పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని రిజిస్ట్రేషన్ జరిగాయి, ఇంకా ఎన్ని రిజిస్ట్రేషన్ చేయవలసి ఉన్నది.. పంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మి కష్ణవేణిని అడిగి తెలుసుకున్నారు. సచివాలయ ఉద్యోగులు, వీఆర్వో ప్రత్యేక శ్రద్ధ కనబరిచి త్వరగా లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, విఆర్వో, పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** మండలంలోని జరుగుతున్న నవరత్నాలు అమలులో



గుడ్లవల్లేరు మండలంలో...

భాగంగా పేదలందరికి ఇల్లు రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో ఎంపీడీవో దారం శ్రీనివాస్ శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని లబ్ధిదారులందరికీ త్వరితగతిన రిజిస్ట్రేషన్ జరిగేటట్లు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కూరాడ, కౌతరం, వడ్లమన్నాడు గ్రామ సచివాలయాలలో జరుగుతున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియను సందర్శించి అధికారులకు, సిబ్బందికి తగు సూచనలను చేశారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి సిహెచ్ ఉమా మహేశ్వరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

ప్రజాశక్తి ఉయ్యూరు : జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉయ్యూరు పట్టణం, మండలపరిధి గ్రామాల పాఠశాలల్లో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. కాటూరు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డాక్టర్ హిమామహేశ్వరి, వైద్య సిబ్బంది పాల్గొని విద్యార్థుల కు నులిపురుగుల మాత్రలు పంపిణీచేశారు. పాఠశాల హెచ్‌ఎం టి రమాదేవి, హెల్త్ సూపర్వైజర్ కె శ్రీనివాసరావు, సీహెచ్వో శ్రావణి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** జాతీయ నులుపురుగు దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల పాఠశాలల్లో నులిపురుగుల నివారణ మందులను ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది శుక్రవారం అందజేశారు. స్థానిక సంత రోడ్లోని శ్రీ సాయి విద్యానికేతన్ లో 125 మంది బాలబాలికలకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ప్రిన్సిపల్ సింగంశెట్టి ఆదినారాయణ, ఏఎన్ఎంలు, పి సుధారాణి పాల్గొన్నారు.

మొబైల్ క్యాంటీన్ ద్వారా అన్నదానం

ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడ నియోజకవర్గ టిటిపి ఇంఛార్జ్ వెనిగండ్ల రాము నేతృత్వంలో గత కొంత కాలంగా నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్‌కు విశేషస్పందన లభిస్తోంది. శుక్రవారం పట్టణంలో పలు ప్రాంతాలలో మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా నిరుపేదలకు భోజనం అందించారు. ప్రతి రోజు పేదలకు, ఆకలి తీర్చడం అనందంగా ఉందని వెనిగండ్ల రాము అన్నారు.

పలుచోట్ల 'ఆరోగ్య సురక్ష' వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టిందని ఎంపీపీ వై నగేష్ అన్నారు. బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలో నిర్వహించిన రెండో విడత ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని రాష్ట్ర నాటక రంగ డైరెక్టర్ నక్కగాంధీలతో కలిసి ఆయన ప్రారంభించారు.పంచాయతీ కార్యదర్శి శ్యామలరావు కార్యదర్శి పర్వేషణలో వైద్యులు వై కిరణమై, సునయన బద్రీనాథ్ 300 మందికి కంటి,చర్మ వ్యాధులు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమంలో పేదలందరికీ చితంగా వైద్య సేవలు అందుతున్నాయన్నారు. జడ్పీటిసి కొమరవల్లి గంగాభవాని, గ్రామ కన్వీనర్ గూడవల్లి రత్న సుధాకర్,పిఎసిఎస్ అధ్యక్షురాలు అల్లాడి తెరిసా,ఏఎంసీ మాజీ డైరెక్టర్ కోడేబోయినబాబి, ఎంపీటీసీ అమతపల్లి సూర్యనారాయణ, పాల్గొన్నారు.**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** మండలంలోని వేణుతురుమిల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్షా రెండవ విడత కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. గ్రామంలోని ప్రజలకు వైద్య పరిక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో కౌతవరం పి.హెచ్.సి. మెడికల్ ఆఫీసర్లు, సర్పంచ్ కొప్పినేని శేష వాణి, ఎంపీడీవో దారపు శ్రీనివాస్, వైద్య, పంచాయితీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్య సురక్ష పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని చల్లపల్లి ఎంపీడీవో సిహెచ్ నాగలక్ష్మి అన్నారు. మండల పరిధిలోని యార్లగడ్డ గ్రామ సచివాలయం పరిధిలో ఏర్పాటుచేసిన ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని శుక్రవారం ఆమె ప్రారంభించారు. శిబిరంలో 418 మంది రోగులను పరీక్షించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు .,93కి కంటి పరీక్షలు నిర్వహించి 72 మందికి శుక్లాల ఆపరేషన్ అవసరమైన 70 మందిని గుర్తించినట్లు వైద్యులు తెలిపారు. ఘంటసాల ఆరోగ్య కేంద్రానికి చెందిన వైద్యులు ప్రియాంక, నికిత, విశ్రాంత వైద్యులు రాజేంద్రప్రసాద్ వైద్య సేవలు అందించారు. శిబిరాన్ని గ్రామ సర్పంచ్ హేమాంజనేయ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి పిట్టా రాంబాబు, సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ మదుల పర్యవేక్షించారు.**ప్రజాశక్తి-పమిడిముక్కల :** నులి పురుగుల నివారణకు అల్బెండోజోల్ టాబ్లెట్లు వేసుకోవాలని వీరంకిలాకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కే అఖిల అన్నారు. శుక్రవారం వీరంకి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. మండల పరిషత్ అధ్యక్షురాలు కాసాని వేద సుప్రజా, వీరంకి గ్రామ సర్పంచ్ కాసాని నాగేశ్వరమ్మ, ఇన్‌చార్జి ఎండిఒ వెంకటేవ్వరరావు, కార్యదర్శి ప్రసాద్, ఏఎన్ఎం నాంచారమ్మ, కష్ణమోహన్, బుజ్జిబాబు లక్ష్మీ సుమలత శివకుమారి తదితరులు పాల్గొన్నారు.



హనుమాన్‌జంక్షన్‌లో..



పమిడిముక్కల మండలంలో..



ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్: టీడీపీతోనే విద్యాభివద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పన సాధ్యమని మండల అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు అన్నారు. బాపులపాడు మండలం సిరివాడ గ్రామానికి చెందిన ముగ్గురు విద్యార్థులకు చదువు నిమిత్తం టీడీపీ గన్నవరం ఇన్చార్జ్ యార్లగడ్డ వెంకట్రావు మంజూరు చేసిన ఆర్థికసాయాన్ని శుక్రవారం తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి గుండపనేని ఉమావరప్రసాద్ కలిసి అందజేశారు. పేద కుటుంబాల్లోని పిల్లలు ఆర్థిక కారణాలతో చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో పెరుమాళ్లపల్లి హర్షవర్ధన్, నీలం ఫణికుమార్, కొక్కిలిగడ్డ శిరీషలకు ఒక్కొక్కరికీ 10వేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో గ్రామకమిటీ అధ్యక్షుడు ఎర్రుబోయిన కుమారస్వామి, కార్యదర్శి పెరుమాళ్లపల్లి సుందర్ కుమార్, మండల కార్యదర్శి పుట్టా సురేష్, తెలుగుయువత జిల్లా కార్యదర్శి మండాది రమీంద్ర, మాదాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ఆసరా చెక్కు అందిస్తున్న ఎంఎల్ఎ కైలే అనిల్‌కుమార్

'ఆసరా' చెక్కు పంపిణీ

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : గత ఐదేళ్లలో ప్రజలకు ఎంతో సేవ చేశానని, మళ్లీ సేవ చేసేందుకు మరో అవకాశం కల్పించాలని పామర్రు నియోజకవర్గ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ప్రజలను కోరారు. తోట్ల వల్లూరు మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం డ్వాక్రా మహిళలకు నాలుగో విడత ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఏపిఎం జి కష్ణంరాజు అధ్యక్షతన జరిగిన ఈ సభలో మండలంలోని 809 గ్రూపులకు గాను రూ.8,13,38,513 చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదగా మహిళలకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ మాట్లాడుతూ పాదయాత్రలో జగన్ ఇచ్చిన హామీ ప్రకారం డ్వాక్రా గ్రూపు రుణాలను నాలుగు విడతల్లో పూర్తిగా చెల్లించారని తెలిపారు. పామర్రు టిడిపి ఇన్చార్జి వర్ల కుమార్ రాజా నిత్యం తనపై అసత్య ఆరోపణలు చేస్తూనే ఉన్నారని విమర్శించారు. పామర్రులో తాను ఇల్లు నిర్మించుకోవడమే అవినీతిగా ఆయన చూపుతున్నారని, నీ తండ్రి వర్ల రామయ్య పోలీస్ అధికారిగా పనిచేసినప్పుడు ఎంతో అవినీతికి పాల్పడ్డాడని ఆ విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. ఎంపీపీ ఈడుపు గంటి రాజామణి, జడ్పిటిసి జొన్నల రామ్మోహన్ రెడ్డి, సర్పంచి పెనుమత్స రాధిక, మాజీ ఎంపీపీ కళ్లెం వెంకటేశ్వర్ రెడ్డి, నడకుదురు రాజేంద్ర, ఎంపీడీవో ఐ. సత్యనారాయణ, డిప్యూటీ తాసిల్దార్ ధనలక్ష్మి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు టి.హిమ కుమారి, మండల ఉపాధ్యక్షులు కళ్లం శివారెడ్డి, మల్లంపల్లి వెంకటేశ్వరరావు, దేవరపల్లి సర్పంచి మరీ వెంకటేశ్వరరావు గురువింద పల్లి సర్పంచి బాసం శెట్టి ఉదయభాస్కర్, కుమ్మమూరు సర్పంచి బొమ్మ రెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, కనకవల్లి సర్పంచి పివిఎన్ శర్మ, చిన్నపలపాక సర్పంచి ఆరేపల్లి రాము వేద గ్రామాల ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గృహ సమితి ర్యాలీ

ప్రజాశక్తి-పెదపారుపూడి : మండల కేంద్రమైన పెదపారుపూడి గ్రామంలో ది సాల్వేషన్ ఆర్మీ చర్చ్ ఆధ్వర్యంలో గృహ సమితి ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాల్వేషన్ ఆర్మీ రాష్ట్ర స్త్రీల పరిచర్యల అధ్యక్షురాలు కర్నూల్ సుమిత్ర మషి ముఖ్యఅతిథిగా పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ కమాండర్ ఎబినేజర్, డిఎస్ విజయ్ కుమార్, డిఓఎస్ ప్రభుదాస్, పెదపారుపూడి సంఘ పెద్దలు ధగాని జోసఫ్, నత్త భూషణ్ కుమార్, చొక్కా రమేష్ పాల్గొన్నారు.

విద్యుత్ వాడకంపై విజిలెన్స్ తనిఖీలు

రూ. 4.42 లక్షల అపరాధ రుసుం విధింపు

ప్రజాశక్తి - భవానీపురం : పశ్చిమ నియోజకవర్గంలోని రామరాజ్యనగర్ విద్యుత్ సబ్ స్టేషన్ సెక్షన్ పరిధిలో, విజయవాడ టౌన్ డివిజన్ కార్య నిర్వాహక ఇంజనీర్ బి.వి.సుధాకర్ ఆధ్వర్యంలో, విద్యుత్ విజిలెన్స్ కార్యనిర్వాహక ఇంజనీర్ జి. కమల కుమారి పర్యవేక్షణలో శుక్రవారం విజిలెన్స్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ 92 మంది సిబ్బందితో 46 బృందాలుగా ఏర్పడి కుమ్మరిపాలెం, నాలుగు స్తంభాల సెంటర్, చెరువు సెంటర్, లేబర్ కాలనీ, జోజినగర్, ఏకలవ్య నగర్, ఊర్మిళానగర్, పోలీస్ కాలనీ, టెలిఫోన్స్ కాలనీ, లలితానగర్, శంకరమఠం, విద్యాధరపురం, కామకోటినగర్, ఇస్లాంపేట, సితార సెంటర్, కబేళా ఏరియాలలో విస్తతంగా విద్యుత్ సర్వీసులను తనిఖీలు చేశామన్నారు. ఈ తనిఖీలలో ఒక కేటగిరీ నుండి వేరొక కేటగిరీకి వాడుకోవడం, శాంక్షన్ అయిన లోడ్ కంటే అధిక లోడ్ వాడుకోవడం జరుగుతుండటం గుర్తించామన్నారు. ఈ నేపథ్యంలో మొత్తం 153 కేసులు నమోదుచేసి వారికి రూ.4.42 లక్షల అపరాధ రుసుము విధించినట్లు తెలిపారు. ఎవరైనా విద్యుత్తును అక్రమంగా వినియోగిస్తే వారిపై కూడా చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని బి.వి.సుధాకర్ తెలిపారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ అధికారులు, ఆపరేషన్ డి.ఇ.ఇ, టి.రవిచంద్ర, ఆపరేషన్ ఏ.ఇ, ఐ.రామలింగేశ్వరరావు, 2విజయవాడ టౌన్ డివిజన్ డి.ఇ.ఇలు, ఎ.ఇలు, జె.ఇ లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కార్యనిర్వాహక ఇంజనీర్ సుధాకర్, విద్యుత్ విజిలెన్స్ ఇంజనీర్ కమలకుమారి తదితరులు

సామాజిక చైతన్యం పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విద్యార్థులు సామాజిక చైతన్యాన్ని పెంపొం దించుకోవాలని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కార్యదర్శి పీ. లక్ష్మణస్వామి అన్నారు. ఆ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక సేవా శిబిరాన్ని శుక్రవారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా శిబిరాన్ని ప్రారంభించిన లక్ష్మణస్వామి మాట్లాడుతూ విద్యార్థులు డిగ్రీలతో పాటుగా సమాజాన్ని సైతం అర్థం చేసుకునే దిశగా ముందుకు సాగాలన్నారు. గొల్లపూడి జెడ్‌పీ హైస్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కల్పించి, వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ జే.లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో వారం రోజుల పాటు గొల్లపూడి పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక సేవా శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ఆఫీసర్ బీ. శ్రీకాంత్‌రెడ్డి, అధ్యాపకులు నవీన్‌కుమార్, నరేష్ పాల్గొన్నారు.



స్పెషల్ క్యాంప్‌లో పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు

అక్రమ అరెస్టులకు నిరసనగా ఆశాల ఆందోళనలు


నందిగామలో



జగ్గయ్యపేటలో...



తిరువూరులో...


మైలవరంలో...



విస్సన్నపేటలో...


వీరులపాడులో...

చలో విజయవాడకు వెళ్ళిన ఆశా వర్కర్స్ అక్రమ అరెస్టులకు నిరసనగా జిల్లావ్యాప్తంగా ఆశాలు శుక్రవారం ఆందోళనలు నిర్వహించారు.

ప్రజాశక్తి - నందిగామ : నందిగామలో ఆశా వర్కర్స్ శుక్రవారం గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ ఆశాల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అంగీకరించిన డిమాండ్స్‌కి సర్క్యులర్స్, జీఓలు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు సయ్యద్ ఖాసిం, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు తిరుమలదేవి, వనజ, మార్తమ్మ, ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. **విస్సన్నపేట :** ఆశ వర్కర్ల చలో విజయవాడ ధర్నా కార్యక్రమాన్ని అడ్డుకొనేందుకు అక్రమ అరెస్టులు చేశారు. సమస్యలను పరిష్కరించకుండా అక్రమ అరెస్టులు చేయడం సబబు కాదని నిరసన తెలుపుతూ సిఐటియు మండల కమిటీ మద్దతు తెలుపుతూ ర్యాలీ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు విస్సంపల్లి నాగరాజు, సిఐటియు మండల అధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు. **తిరువూరు :** బోసుబొమ్మ సెంటర్ లో శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో ఆశా కా ర్యకర్తలు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటి యు మండల కార్యదర్శి డి వెంకటేశ్వరరావు, ప్రజా సం ఘాల, ఆశ వర్కర్స్ యూ నియన్ నాయకులు పాల్గొన్నారు. **వీరులపాడు :** మండలంలోని దిద్దురు మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం ఆశ వర్కర్లు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కష్ణవేణి సుబ్బమ్మ సిఐటి యు నాయకు లాల్ అహ్మద్ గౌస్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చాట్ల రవి తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** ఫిబ్రవరి 8న చలో విజయవాడ కార్యక్రమంలో ఆశ వర్క ర్లను అక్రమంగా అరెస్టు చేయటం పట్ల శుక్రవారం పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఆంధ్రప్రదేశ్ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని, ఆశ వర్కర్ల అక్రమ అరెస్టు ఖండిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి షేక్ గౌస్ మియా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్ రామనాథం, ఆశా వర్కర్లు ఎన్ విజయ, ఎస్ శారద, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు. **మైలవరం :** ఆశ వర్కర్ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 8న తలపెట్టిన చలో విజయవాడ సందర్భంగా ఆశాలు, సిఐటియు నాయకుల అరెస్టును నిరసిస్తూ ఆశాలు ధర్నా నిర్వహించారు. శుక్రవారం స్థానిక బోసు బొమ్మ సెంటర్‌లో నిర్వహించిన ఈ ధర్నాలో సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ సుధాకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు పత్తిపాటి జ్యోతి, విజయ తదితరులు పాల్గొన్నారు. **జి.కొండూరులో :** జి.కొండూరులో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ఆశాలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జి.కొండూరు మండల సిఐటియు కార్యదర్శి కె.బాలకృష్ణ మాట్లాడారు.

టెన్త్ తర్వాత ఎన్నో కెరీర్ కోర్సులు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : పదో తరగతి పూర్తి చేయబోతున్న విద్యార్థులకు కేవలం ఇంజినీరింగ్, మెడిసిన్ అనే కాకుండా ఇంకా మరెన్నో అవకాశాలు ఉన్నాయని విజయవాడకు చెందిన శరత్ చంద్ర ఐఎఎస్ ఎండ్ ఐఐటి అకాడమీ మేనేజింగ్ డైరెక్టర్ తోట శరత్ చంద్ర అన్నారు. ఎం.జీ రోడ్డులోని సంస్థ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్‌తో పాటు ఇంజనీరింగ్ కొరకు ఐఐటి జెఇఇ, లా యూనివర్సిటీస్ కొరకు సీఎల్‌ఏటి, సెంట్రల్ యూనివర్సిటీస్ కొరకు సియుఈటి, ఐఐఎంస్ లో సీటు సాధించడానికి ఐపిఎమ్ఏటి, డిఫెన్స్ సర్వీసెస్ లోకి వెళ్లడానికి ఎన్ డి ఏ వంటి పరీక్షలు ఉన్నాయని అన్నారు., ప్రభుత్వ ఉద్యోగాల కొరకు ఇంటర్మీడియట్ నుంచి ఐఏఎస్ ఫౌండేషన్ వంటి వివిధ ప్రతిష్టాత్మకమైన జాతీయ పరీక్షలకు శరత్ చంద్ర జూనియర్ కాలేజీలో శిక్షణ ఉంటుంది అని తెలిపారు. మరిన్ని వివరాలకు 9494188688 నెంబర్ కి ఫోను చేసి తెలుసుకోవచ్చని అన్నారు.


కరపత్రాన్ని ఆసీఫ్, మేయర్, కార్పొరేటర్

43వ డివిజన్లో ఆసీఫ్ పర్యటన

ప్రజాశక్తి - భవానీ పురం : పశ్చిమ నియో జకవర్గం 43వ డివిజ న్‌లో వైసిపి ఆధ్వర్యం లో శుక్రవారం గడప గడపకూ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం ఇన్చార్జ్, అభ్యర్థి షేక్ ఆసీఫ్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, స్థానిక కార్పొరేటర్ బాపతి కోటిరెడ్డి పాల్గొని డివిజన్‌లో పర్యటించారు. ప్రతి గడప గడపకి వెళ్ళి ప్రజల సమస్యలను ఆసీఫ్ తెలుసుకున్నారు. అధికారులతో మాట్లాడి ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఇప్పటికే డివిజన్లో రూ. 25 కోట్లతో సీసీ రోడ్లు, బిటి రోడ్లు నిర్మాణం జరిగిందన్నారు. పార్కుల అభివృద్ధి కూడా చేశామన్నారు. ఈ కార్యక్రమం వివిధ డివిజన్లకు చెందిన కార్పొరేటర్లు, కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

వైసిపికి ప్రజల మద్దతు ఉంది : ఉదయభాను

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: జగ్గయ్యపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివద్ధి చేస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకే ప్రజల మద్దతు ఉందని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. శుక్రవారం పట్టణంలోని మార్కెట్ యార్డ్ నందు ప్రభుత్వ విప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ పట్టణ ప్రజల చిరకాల వాంఛ అయిన ప్యాసింజర్ రైలు త్వరలోనే పట్టాలెక్కబోతుందని మోటమర్రి విష్ణుపురం డబుల్ లైన్, మోటమర్రి వద్ద రైలు ఓవర్ రైలుకు 1,746 కోట్ల అంచనా వ్యయానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం హర్షణీయమన్నారు. దీంతో పేటకు ప్యాసింజర్ రైలు కల త్వరలో సహకారం కాబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు మార్కెట్ యార్డ్ చైర్మన్ మానేపల్లి బ్రహ్మం తిరుమలగిరి దేవస్థానం చైర్మన్ భరద్వాజ నాయకులు రాంబాబు, ఆకుల బాజీ, భవాని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సామినేని ఉదయభాను

11న భీమవరంలో 'ఆస్టర్ రమేష్' హాస్పిటల్ ప్రారంభం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ (విజయవాడ) : గుండె జబ్బుల విభాగంలో ప్రఖ్యాతి గాంచిన ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ విజయవాడ వారి ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీన పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో "ఆస్టర్ రమేష్' (భీమవరం హాస్పిటల్స్ – సెంటర్ ఫర్ కార్డియాక్ సైన్సెస్)ను ప్రారంభించనున్నట్లు హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణంరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ హాస్పిటల్‌ను ఆదివారం ఉదయం 11 గంటలకు పాలకొల్లు మాజీ శాసన సభ్యులు డాక్టర్ సి.హెచ్. సత్య నారాయణ మూర్తి ప్రారంభిస్తారని తెలిపారు. ఇద్దరు కార్డియాలజిస్టులు, ముగ్గురు క్లినికల్ కార్డి యాలజిస్టుల బృందం అందుబా టులో ఉం టుందని తెలిపారు. హార్ట్ ఎటాక్, యాంజి యోగ్రామ్, ఎమర్జెన్సీ వైద్య సేవలు అన్నివేళలా అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఫేస్‌మేకర్, హార్ట్ ఫెయిల్యూర్ పేషెంట్లకు ఆ ప్రాంత ప్రజలకు అత్యుత్తమ వైద్య చికిత్సలు ఇప్పుడు నిత్యం 24 గంటలూ అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

భారతరత్న పురస్కారాలపై హర్షం



ప్రజాశక్తి - వన్‌టౌన్ : కేంద్ర ప్రభుత్వం మాజీ ప్రధా నులు చౌదరి చరణ్ సింగ్, పి.వి నరసింహారావు, ,హరిత విప్లవ పితామ హుడు, వ్యవసాయ శాస్త్రవేత్త యం.ఎస్ స్వామి నాథన్‌లకు భారత రత్న ప్రకటించటం హర్షణీయమని కష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి - వత్సవాయి : వత్సవాయి మండలంలో ఎంపీపీ పాఠశాల నందు ఇద్దరు ఉపాధ్యా యులకు జిల్లా ఉత్తమ అవార్డు దక్కింది. శు క్రవారం ఆ పాఠశాలలో బదిలీపై వెళ్లిన పాఠశా ల ప్రధానోపాధ్యాయుని లిల్లమ్మ, ఉపాధ్యా యురాలు అన్న పూర్ణావతిని ఉపాధ్యా యులు, మండల విద్యాశాఖ అధికారి నాగరాజు నాయక్ సన్మానించారు. పాఠశాల తరపున నాగరాజు నాయక్ సన్మానించారు. వై.రవి ప్రసాద్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యం

ప్రజాశక్తి - నందిగామ : మహిళల ఆర్థిక అభివద్ధే ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యం అని నందిగామ ఎమ్మెల్యే మ్నోండితోక జగన్ మోహన్ రావు పేర్కొన్నారు. జుజ్జూరు గ్రామంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన వీరులపాడు మండల స్థాయి వైయస్ఆర్ ఆసరా చెక్కుల పంపిణీలో ఎంఎల్ఎ మాట్లాడారు. నాలుగో విడత ఆసరా మంజూరు చెక్కును డ్వాక్రా మహిళలకు అంద జేశారు. ముందుగా మహిళలతో కలిసి సీఎం వైయస్ జగన్ చిత్రపటానికి పాలభిషేకం నిర్వ హించారు. 1055 స్వయం సహాయక సంఘా ల్లోని 4481 మంది మహిళలకు వైఎస్ఆర్ ఆసరా ద్వారా నాలుగు విడతల్లో రూ.35 కోట్ల లబ్ధి జరిగిందని ఎంఎల్ఎ తెలిపారు.

గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : రాజీవ్ నగర్ యు పి హెచ్ సి వైద్యాధికారి రాథోడ్ మాట్లాడుతూ ప్రతి గర్భిణీకి రక్త పరీక్షలు ఎత్తు పరీక్షలు నిర్వహించి హైరిస్క్ గర్భిణీ స్త్రీలను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకుంటామని పోషకాహారం గురించి రక్తహీనత గురించి తెలిపారు. నేషనల్ డే సందర్భంగా రాజీవ్ నగర్లో స్కూల్లోనూ కాలేజీలోనూ అంగన్వాడి లోనూ పిల్లలకు హ్యాండ్ వాష్ గురించి వివరించారు.